# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 21, మే 2025 | 16 పేజీలు




16వ పేజీలో...

## నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



16వ పేజీలో...



### ఏపీ వాటా లేకున్నా పెదవాగు
## పునరుద్ధరణ

- రిజర్వాయర్‌లో అప్రోచ్‌లు కొట్టే కథ నడుపుతాం
- ఈసారి అలుగు డిజైన్ అనివార్యం
- ఆంధ్రా ఆయకట్టు అంతా పోలవరంలో కలవలేదు
- జీఆర్ఎంబి కి దీనికి ఎలాంటి సంబంధం లేదు
- డ్యాం సేఫ్టీ నిపుణల సమక్షంలో ప్రభాతవార్తతో ఇంజనీర్ల బృందం

16వ పేజీలో...

# పెదవాగు ఇన్‌ఫ్లో.. లక్ష క్యూసెక్‌లు

- ఐదేళ్లక్రితమే సిడబ్ల్యుసి అంచనాలు
- రాష్ట్ర ప్రభుత్వానికి ఆనాడే నివేదించారట
- ఐనా ఇరిగేషన్ జాగ్రత్త పడలేదు
- నిర్లక్ష్యంతో ప్రాజెక్ట్‌ని ముంచేసింది
- ఆంధ్రా వాటా విడుదలకు అనేక అనుమానాలు
- రూ.19.20 కోట్ల నిధులకే మీనమేషాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

వేలాది కుటుంబాలకు అన్నంపెట్టిన పెదవాగుప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 1.4లక్షల క్యూసెక్కుల వరదగా., సాక్షాత్తూ కేంద్ర జలవనరుల సంఘమే (సిడబ్ల్యుసి) అంచనాలు విడుదల చేసినట్లు అధికారిక సమాచారం. 2019 సంవత్సరంలోనే ఈ సమాచారాన్ని ఢిల్లీ వర్గాలు తెలంగాణా రాష్ట్రానికి చేరవేసినట్లు తెలుస్తున్నది. నిజానికి రిజర్వాయర్ నిర్మాణం జరిగిన 1970 దశకంలో

## అడవిలో దొంగలు పడ్డారు

ఆస్తిని దోసుకెళ్తున్న దొంగలు...

చోద్యం చూస్తున్న అటవీశాఖ



సత్తుపల్లి, ప్రభాతవార్త

16వ పేజీలో...



వార్త ఎఫెక్ట్

## బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై కలెక్టర్ ఆగ్రహం

వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్

-రోగులకు వైద్యం అందించనప్పుడు ఎందుకు ఇక్కడ అంటూ మండిపాటు

8లో...

## సింగరేణి భవిష్యత్తుకు యువతరం అధికారులు బాసటగా నిలవాలి

సీ ఎండీ శ్రీ ఎన్.బలరామ్



8వ పేజీలో...













# నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి**

**రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 20, ప్రభాతవార్త :**
జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తనాల విక్రయం, ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైలర్లతో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అమ్ముతున్నారని, 99 శాతం వరకు ప్రక్రియ సజావుగా జరుగుతుందని, ఒక్క శాతం కూడా పొరపాట్లు జరగకుండా రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులంతా ఒకేసారి నాట్లు వేయకుండా, ప్రణాళిక ప్రకారం నాట్లు జరిగేలా చూడాలని, ప్రతి మండలం పరిధిలో ఎప్పుడు నాట్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ తయారు చేసుకోవాలని, వరియేతర పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు విత్తనాలు అమ్మే సమయంలో నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తనాల బ్యాగ్ పై లేబుల్, నిల్వ చివరి గడుపు తేదీ మొదలగు వివరాలకు స్పష్టంగా తెలియజేసి అమ్మాలని అన్నారు. విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేసిన సమయంలో రికార్డులు అప్ డేట్ కాకపోతే చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల అమ్మకం సమయంలో రైతులకు తప్పనిసరిగా తేది, విత్తనం వివరాలతో సహా రశీదు అందించాలని కలెక్టర్ తెలిపారు. విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. క్రాప్ బుకింగ్ సమయంలో ప్రతి రైతు దగ్గర విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వివరాలు సేకరించాలని కలెక్టర్ ఏఈఓ లకు సూచించారు. జిల్లాలో విత్తనాల షాపుల తనిఖీ షెడ్యూల్ రూపొందించాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని, ప్రతి షాపును పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ తెలిపారు. గత సీజన్ లో జిల్లాలో పత్తి, మిర్చి వంటి పంటలు 300 నుంచి 400 ఎకరాలలో దాదాపు 100 మంది రైతులు నకిలీ విత్తనాల బాధితులయ్యారని, భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతుల పక్షంగానే ప్రభుత్వం జిల్లా యంత్రాంగం పని చేస్తుందని, రైతులకు నష్టం చేకూర్చాలని ఎవరైనా వ్యాపారి భావిస్తే వారి పట్ల జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న వివిధ చట్టాలను వినియోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు డీలర్లకు తెలిస్తే వెంటనే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించే విత్తన డీలర్ల పట్ల అనవసరపు చర్యలు అధికారుల వైపు నుంచి కూడా ఉండవని, అనవసరంగా ఇబ్బందులకు గురి చేసే ప్రక్రియ చేయవద్దని కలెక్టర్ తెలిపారు. మార్కెట్ లో డిమాండ్ లేని విత్తనాల రకాలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ విస్తరణ అధికారి మిర్చి, వరి, మక్క వివిధ రకాల పంటలలో ఉపయోగించకూడని విత్తనాల రకాలపై తన క్లస్టర్ పరిధిలో ప్రకటన జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వాసవిరాణి, వెంకటేశ్వర రావు, విజయచంద్ర, సరిత, మండల వ్యవసాయ అధికారులు, ఫర్టిలైజర్ రిటైలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:**
ఆసుపత్రిలో వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనికీ చేశారు. ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజి, జనరల్ వార్డు, ఆసుపత్రి ఇన్, అవుట్ పేషంట్స్, డాక్టర్స్, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. పేషంట్లకు అందిస్తున్న సేవలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సదరం క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అనువైన ప్రదేశంలో వారికి సేవలు అందించడానికి యుఐడి(బ్లాక్)నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే పెషంట్లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలు అందించాలన్నారు. ఆసుపత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు, శానిటేషన్ నిర్వహణ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిఈ, ఏఈ, శంకర్ ఉన్నారు.

## 'భరోసా' సేవలు భేష్

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్**

**మహబూబాబాద్ టౌన్, మే20, ప్రభాతవార్త:**
బాధితులకు అండగా ఉంటూ వారికి అన్నివిధాల సేవలంది స్తున్న మహబూబాబాద్ భరోసా సెంటర్ ఎస్సైతో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ అభినందించారు. జిల్లాలో భరోసా సెంటర్ ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకలో జిల్లా ఎస్పి పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు భరోసా సెంటర్‌కు వచ్చినప్పటి నుండి వారికి కావాల్సిన అన్ని రకాల సహకారాలు అందిస్తూ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. మరింత ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, ఎస్.బి సిఐ చంద్రమౌళి, టౌన్ సిఐ దేవేందర్, రూరల్ సిఐ సర్వయ్య, రూరల్ ఎస్సై దీపిక, భరోసా సెంటర్ ఎస్సై ఝాన్సీ, షీ టీం ఎస్సై సునంద, డిడబ్ల్యూవో ధనమ్మ, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, భరోసా సిబ్బంది జ్యోష్ణ, సాహిత్య, జయశ్రీ, బేబీ, పార్వతి, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.


## కాశ్మీర్‌లో ఆత్మహత్య చేసుకున్న జవాన్

**-నర్సంపేటలో అంత్యక్రియలు**

**నర్సంపేట, మే 20, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణానికి చెందిన సంపంగి నాగరాజు మూడు రోజుల క్రితం జమ్ము కాశ్వీర్‌లోని సాంబసెక్టార్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ క్రమంలో జవాన్ మృతదేహాన్ని నర్సంపేటకు తరళించగా బందువులు అంత్యక్రియలు నిర్వహించారు. పట్టణానికి చెందిన సంపంగి విజయ- మల్లయ్య దంపతులకు ముగ్గురు కుమారులు వీరిలో నాగరాజు చిన్నకుమారుడు నాగరాజు 2016లో బిఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా విదుల్లో చేరారు. నాటి నుండి దేశంలోని వివిధ ప్రాంతంలో నిర్వహించాడు. మార్చి నెలలో సెలవులపై ఇంటికి వచ్చిన నాగరాజు తిరిగి ఏప్రిల్ 23న విదులకు వెళ్లినట్లు తెలుస్తుంది. మూడేళ్లుగా జమ్ము కాశ్వీర్ సరిహద్దులు విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మూడు రోజుల క్రితం తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోగా విధుల్లో ఒత్తిడి వల్ల అని కొందరు కుటుంబ కలహాల వల్ల మృతిచెందాడని మరికొందరు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# పుణ్య స్నానాల ఏర్పాట్లను సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ

**కాళేశ్వరం, మే 20, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పోలీస్ అధికారి కిరణ్ ఖరే మంగళవారం సరస్వతి ఘాట్, తాత్కాలిక బస్ స్టాండ్, వైద్య కేంద్రాలు మరియు త్రివేణి సంగమ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి, ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరస్వతి ఘాట్ వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలిగించడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించి శుభ్రతను కొనసాగించాలని డిపిఓను



ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ పరిసర ప్రాంతాల్లో బ్యాటరీ వాహనాలు అందుబాటులోకి తేవాలని సూచించారు. తాత్కాలిక బస్ స్టాండ్ ప్రాంతంలో అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే భక్తుల కోసం షటిల్ బస్సులు, మహిళల కోసం ప్రత్యేక షీ రూములు ఏర్పాటు చేశామని, చలి వేంద్రాలు పెంచాలని సూచించారు. త్రివేణి సంగమం వద్ద ఏర్పాట్లు బోటు సౌకర్యాలపైనా సమీక్ష చేసి, భద్రతా చర్యలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న రోజుల్లో భక్తుల రద్దీ మరింతగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని, అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. ప్రభుత్వ యంత్రాంగం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. అనతరం బోటులో ప్రయాణించి త్రివేణి సంగమంలో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి ఏర్పాటు చేసిన బారికేడింగ్, గజ ఈత గాళ్ళు, బోట్లు, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ సేవలు పరిశీలించారు. 40 మంది గజ ఈతగాళ్ళు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు బారి కేడింగ్ దాటి వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. త్రివేణి సంగమంలో భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే పుష్కర స్నానాలు ఆచరించాలని, బారి కేడింగ్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్య శాఖ అధికారి విజయ కుమార్, ఎడిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ముందు కనికట్టు.. వెనక తాకట్టు

## బంగారం దోచుకునే దర్బారుల్లా మారిన వైనం

## కోట్లకు పడగలెత్తిన వ్యా(మ)పారులు

ఇల్లందు టౌన్, మే 20, ప్రభాతవార్త:

అక్కడికి వెళ్లి చూస్తే అవి కిరాణా షాపులు.. కానీ అక్కడ జరిగేదంతా అక్రమ వడ్డీ వ్యాపారం.. బంగారం తాకట్టు దందా.. ముందంతా షాపుల పేరుతో కనికట్టు.. వెనకంత బంగారం తాకట్టుతో అక్రమ వ్యాపారం.. ఇది పట్టణంలోని ఆమ్ బజార్లో జరుగుతున్న బహిరంగ వ్యాపారం. కోట్లలో నడుస్తున్న ఈ అక్రమ వ్యాపారం ఎవరికీ కనిపించకపోవడం ఆశ్చర్యం కలగక మానదు. ఈ వ్యాపారుల టార్గెట్ ప్రధానంగా అమాయక గిరిజనులు. చిన్నపాటి అవసరాలకు బంగారం తాకట్టు పెడితే అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. సమయం మించిపోతే ఆ బంగారాన్ని మాయం చేస్తున్నారు. తాకట్టు పెట్టినవారు వచ్చి అడిగితే సమయం మించిపోయింది. ఇక చేసేది ఏమీ లేదని చేతులెత్తేస్తున్నారు. ఈ విధంగా అనేక సంవత్సరాలుగా కొంతమంది అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ కోట్లకి పడగలెత్తారు. మనీ లాండరింగ్ పేరుతో చేస్తున్న వ్యాపారానికి ఎటువంటి లైసెన్స్ లేదు. గతంలో లైసెన్సులు తీసుకున్న వారు రెన్యువల్ కూడా చేయించుకోలేదు. వీరే కాకుండా మరి కొంతమంది కొత్త వారు కూడా ఇదే వ్యాపారాన్ని వ్యతిరేక కొనసాగిస్తున్నారు. అయినా తమని ఎవరు ఏమి చేయలేరనే ధీమాతో బహిరంగంగానే వ్యాపారం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి పన్నుల రూపంలో రావాల్సిన రాబడి గల్లంతవుతున్నది.

### బంగారం విక్రయించాం.

మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గిరిజన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆమ్ బజారులోని కిరాణా షాప్ లో బంగారం కుదవపెట్టాడు. వడ్డీ పెరిగిపోయింది. కట్టాల్సిన సమయం వచ్చింది. ఆర్థిక వెసులుబాటు లేకపోవడంతో కొంత లేట్ అయింది. దీంతో యజమాని ఆ బంగారాన్ని మాయం చేశాడు. కుదరపెట్టిన వ్యక్తి డబ్బులు తీసుకుని వచ్చి తన బంగారం ఇవ్వాలని అడిగితే సమయం తీరిపోయింది. ఇప్పుడు బంగారం లేదని సెలవిచ్చాడు. దీంతో బిత్తర పోయిన ఆ బాధితుడు లబోదిబోమన్నాడు. అయినా కనికరించని అక్రమ వ్యాపారి బంగారం ఇవ్వలేదు. అయితే ఇది ఆ ఒక్క వ్యక్తికి సంబంధించిన బాధ కాదు. అనేక వందల మంది ప్రజల నిత్యం ఆంబజార్లో ఆ వ్యాపారుల వద్ద ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఇవి. తాకట్టు పెడుతున్న సమయంలో రసీదు ఇవ్వలేదు. ఒప్పందం చేసుకోలేదు. ఎక్కడ ఆధారాలు లేవు. కేవలం అతని నోట్ బుక్ లో మాత్రమే వివరాలను రాసుకుంటాడు. అతను చెప్పింది నిజం. అతని చెప్పిందే వేదం. నీతి, నిజాయితీ, నమ్మకాలతో పనిలేదు. దీంతో తమ బంగారాన్ని జనం అన్యాయంగా కోల్పోతున్నారు.

### తాకట్టు కేంద్రాలుగా మారిన కిరాణా షాపులు..

ప్రభుత్వ నియమ, నిబంధనలను బేఖాతరు చేస్తూ ఎటువంటి లైసెన్సులు లేకుండానే కొంతమంది వ్యాపారులు మనీ లాండరింగ్ కు పాల్పడుతున్నారు.

### అవగాహన లేక ఇక్కట్లు..

ప్రభుత్వ బ్యాంకులు తక్కువ వడ్డీతో సురక్షిత రుణాలు అందిస్తున్నప్పటికీ అవగాహన లేని ప్రజలు ఈ దోపిడీకి గురవుతున్నారు. తమ వద్ద ఉన్న బంగారానికి తక్కువ డబ్బులు ఇస్తున్నారనే నెపంతో బ్యాంకుల వైపు వెళ్లడం లేదు. తమ బంగారానికి ఎక్కువ డబ్బులు ఇస్తున్నారనే కారణంతో ప్రైవేటు వ్యక్తుల చేతిలో పడి అధిక వడ్డీలు చెల్లించి ఆర్థికంగా నష్టపోతున్నారు. మరోవైపు సకాలంలో చెల్లించని పరిస్థితులు దాపరించడంతో విలువైన బంగారాన్ని కూడా కోల్పోతున్నారు.

### నమ్మకాన్ని వమ్ము చేస్తున్న వైనం..

బంగారం తాకట్టు పెట్టుకుంటున్న షాపు యజమానులపై నమ్మకంతో బంగారాన్ని కుదువ పెడుతున్నారు. ఎటువంటి రసీదులు ఇవ్వనప్పటికీ డబ్బులు తీసుకొని తిరుగుతున్నారు. అయితే ఆ నమ్మకాన్ని ఆసరా చేసుకుని ప్రజలను నిండా ముంచుతున్నారు.

### అధికారుల అండతోనే ఈ దందా?

అనేక సంవత్సరాలుగా పట్టణంలో కొనసాగుతున్న ఈ ఇల్లీగల్ దందా మూడు పూవులు, ఆరు కాయల్లా వర్ధిల్లుతున్నది. అయితే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అంటే చెప్పలేని పరిస్థితి. ప్రజలకు జరుగుతున్న అన్యాయం విషయంలో స్పందించి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారు.

### గ్రామాల్లో అవగాహన కల్పించాలి..

పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలను సొమ్ము చేసుకుంటున్న పరిస్థితుల్లో గ్రామాలలో అధికారులు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రభుత్వ బ్యాంకుల్లో అందుతున్న సౌకర్యాలపై చైతన్యవంతం చేయాలి. తద్వారా ప్రజలు దోపిడి నుండి రక్షించబడాలి.

### కఠిన చర్యలు అత్యవసరం..

ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతూ కోట్ల రూపాయలు పోగేసుకుంటున్న అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేకుంటే ఇదేవిధంగా గిరిజన, ఆదివాసి, పేద ప్రజానీకం వ్యాపారుల బారినపడి నష్టపోవడం శర మామూలుగా మారనుంది.

# విద్యార్థులను తమలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించాలి

## -నైపుణ్యాలను మెరుగుపరిచి ఉత్తములుగా ఎదగాలి

## -ఐటిడిఏ పీవో బి.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త :


ప్రతి విద్యార్థిని చదువు, తనకు నచ్చిన క్రీడలతో పాటు కళల పట్ల కూడా మక్కువ చూపించి మీలోని ప్రతిభను నైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని కేజీబీవీలో ఈనెల 5వ తేదీ నుండి 15 రోజులు పాటు జరిగిన సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మా పిల్లలు బాగా చదివి ప్రయోజకులవుతారని అనే నమ్మకముతో ఉంటారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తప్పనిసరిగా మీరందరూ బాగా చదివి వృద్ధిలోకి రావాలని, సమ్మర్ క్యాంపులు నిర్వహించేది విద్యార్థినిలలో వారిలో దాగివున్న ప్రతిభ మరియు నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తారని దానిని విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ఇప్పటి నుండే భవిష్యత్తులో మీరు ఏం అవి కావాలనుకున్నారో ఒక గోల్ అనేది ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తగినట్లు కష్టమైన పనినైనా ఇష్టంగా ఎలా చేస్తామో అలాగే చదువులో కూడా ముందుండాలని అన్నారు. ఈ 15 రోజులు సమ్మర్ క్యాంపులో జిల్లాలోని కేజీబీవీ లో చదివే విద్యార్థినిలు మీరు చదివే సబ్జెక్టులతో పాటు యోగ, డాన్స్, వివిధ క్రీడలు మరియు కుట్లు, అల్లికలు, కంప్యూటర్ శిక్షణ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ శిక్షణలు తీసుకున్నందున తప్పనిసరిగా వాటిని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు మీ ఇంటి వద్ద రిహర్సల్ చేస్తూ ఉండాలని అన్నారు. అనంతరం విద్యార్థినిలు ఈ 15 రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలు మరియు వారి అనుభవాలను అధికారులకు ప్రదర్శన రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారి, ఎంఈఓ రమ, కొత్తగూడెం జి సి డి వో అన్నామని విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# టిప్పర్ ఢీ కొని వృద్ధుడు మృతి

అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :



అతివేగానికి అడ్డుకట్ట పడటంలేదని యర్రగుంట జాతీయ రహదారిపై తరుచూ టిప్పర్లు ప్రమాదంలో ఎంతో మంది అమాయకులు ప్రాణాలు గాలిలో కలసి పోతున్నాయి అని పలువురు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్ ఢీ కొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని యర్రగుంట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చంద్రుగొండ గ్రామానికి చెందిన మహ్మద్ మోలానా(70) గత కొంతకాలంగా యర్రగుంట గ్రామంలో ఉంటున్నాడు ద్విచక్ర వాహనంపై మసీద్ కి వెళ్ళే క్రమంలో సత్తుపల్లి నుండి కొత్తగూడెం వైపు వెళుతున్న బొగ్గు టిప్పర్ అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో మోలానా అక్కడక్కడే మృతి చెందాడు అని మృతదేహం చెల్లాచెదురుగా పడిపోయింది అని తెలియజేశారు. మృతుడు కుటుంబసభ్యులు వారి కుటుంబానికి న్యాయం చేయాలని నష్టపరిహారం ఇవ్వాలని జాతీయ రహదారిపై ధర్నా చేశారు. సంఘటన గురించి తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగరాజు తెలియజేశారు.

# గుండెపోటుతో ప్రయాణికురాలు మృతి

కల్లూరు, మే 20, ప్రభాతవార్త



సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన బి.లక్ష్మి (70) సత్తుపల్లి టు ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో తల్లాడ బస్టాండ్ కు చేరుకోగానే గుండెపోటు రాగా బంధువులు వెంటనే అంబులెన్స్ లో కల్లూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. వైద్యం పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలికి భర్త తెల్లా చెంచులు, ముగ్గురు కొడుకులు, ఒక కుమార్తె కలరు. ఆమె మరణంతో ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువుల రోదనలు మిన్నంటాయి. బంధువులు భౌతిక దేహమును స్వగ్రామానికి తీసుకెళ్లారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి:

## సిఐటియు డిమాండ్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు మండల పట్టణ కన్వీనర్లు మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో చౌటుప్పల్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను సవరిస్తూ లేబర్ కోడలను తీసుకువచ్చి కార్మికులకు నష్టం కలిగించే విధంగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సిఐటియు నాయకులు కొమ్ము బాబు, లక్ష్మయ్య, రాంరెడ్డి, శారద హమాలీ కార్మికులు గ్రామపంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలతో కూడిన క్రీడా ప్రాంగణాలు తప్పనిసరి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొని అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి అన్ని సౌకర్యాలతో కూడిన క్రీడా ప్రాంగణాలు తప్పనిసరి అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం మరియు మునకన పల్లిలో నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణం మరియు కమ్యూనిటీ హాల్ ఇండోర్ స్టేడియంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడలలో పాల్గొనటానికి నిర్మిస్తున్న క్రీడా ప్రాంగణం త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే పోలీస్ శిక్షణ తీసుకునే విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ అవసరం ఉంటుందని పిల్లలకు ఇబ్బంది కలగకుండా రన్నింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేసి గిరిజనులకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించి ఆ గ్రామం గిరిజనులకు బాధ్యత తీసుకునేలా చూడాలని అన్నారు. రన్నింగ్ ట్రాక్, కమ్యూనిటీ హాల్ పనులు మాత్రం నాసిరకంగా కాకుండా పదికాలాలపాటు గిరిజనులకు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా నాణ్యతగా పనులు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, టీఏ శ్రీనివాస్, ఏ ఈ రవి తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టర్ మోడెం వంశీకి ఐఎంఏ రూ.80వేల ఆర్థిక సహాయం

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**





ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీకి భద్రాచలం ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరూ కలిసి 80 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. విషయానికొస్తే మే 5వ తారీకు నుండి 12వ తారీకు వరకు ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో జరిగిన అంతర్జాతీయ ఏషియన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మోడెం వంశి ఇరవై దేశాలతో పోటీపడి, మన భారతదేశానికి బంగారు పతకాలు సాధించడమే కాకుండా, స్ట్రాంగ్ మెన్ టైటిల్ని కూడా సాధించడం జరిగింది.ఇది వరకు గెలుచుకున్న రెండూ అంతర్జాతీయ పోటీల పతకాలు తో బాటుగా ఇప్పుడు గెలుచుకున్నది మూడోవ అంతర్జాతీయ పోటీల పతకాలు. అయితే ఈ పోటీలకు, ఎంపికైన క్రీడాకారుడు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకు ఎంట్రీ ఫీజు నిమిత్తం 80,000 రూపాయలు చెల్లించవలసి ఉండగా, నిరుపేద గిరిజనుడు అయిన మోడెం వంశీ కి భద్రాచలంలోని ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరూ కలిసి ఈ ఫీజు మొత్తాన్ని చెల్లించడం జరిగింది. గతంలో కూడా డాక్టర్లందరూ కలిసి మోడెం వంశిని సౌత్ ఆఫ్రికా సన్ సిటీ లో జరిగిన పోటీలకు వెళ్లేటప్పుడు కూడా ఇబ్బంది పడుతున్న విషయాన్నీ గుర్తించి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మోడెం వంశీ కి సహాయం చేసిన భద్రాచలం ఐఎంఏ లో ఉన్న డాక్టర్లు అందరి పట్ల భద్రాచలం ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మోడెం వంశీ మాట్లాడుతూ నాకు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జీవీ రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజీ , గుగులోతు శోభన్ నాయక్‌లు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తూరుబాక వద్ద రహదారి దిగ్బంధం విజయవంతం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



తూరుబాక వద్ద ప్రధాన రహదారి పై కూలిపోయిన వంతెన నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలని,ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తూరుబాక కల్వర్టు వద్ద భారీ ధర్నా చేసి రాస్తారోకో నిర్వహించి రహదారి దిగ్బంధం చేశారు. 2గంటలపాటు సాగిన ఈ దిగ్బంధం కార్యక్రమంలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనగా,వందలాది వాహనాలు నిలిచిపోయాయి.ఈ ప్రాంతానికి భద్రాచలం ఏఎస్పీ, దుమ్ముగూడెం సీఐలు వచ్చి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపచేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి.రాంప్రసాద్, మానే.రామకృష్ణ మాట్లాడుతూ "రాష్ట్రంలో పాలక కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక జిల్లా మంత్రులు కానీ,ఎమ్మెల్యే కానీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని,రెవెన్యూ మంత్రి కూడా ఈ మార్గంలోనే తన పర్యటించినా కనీసం స్పందించలేదని,ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేశారని,వర్షాకాలం వస్తె ఈ కల్వర్టు వద్ద వరద నీరు రోడ్డు పైకి వచ్చి ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని తక్షణమే పాడైన వంతెన ను నిర్మించి,ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అధికారుల హామీతో దిగ్బంధన విరమిస్తున్నామని,10 రోజుల్లో నిర్మాణ పనులు చేపట్టకపోతే పోరాటం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ, పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎం.డీ. జానీ పాషా,పీఏసీఎస్ డైరెక్టర్ కాలువ పూర్ణయ్య, బొల్లి.వెంకట్రావు, సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామారావు,వాగే వెంకటేశ్వరరావు, తూర్పాక మాజీ సర్పంచ్ భూక్యా చందు, నగేష్, బి కొత్తగూడెం మాజీ సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, కుంజా నాగేశ్వరరావు, దుమ్ముగూడెం మండ ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి పృథ్వి, సోముల రామిరెడ్డి, లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త మల్లేశ్వరరావు, యూత్ ప్రెసిడెంట్ లంక శివ,భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కోకన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, తోటమల్ల బాలయోగి ,తదితరులు పాల్గొన్నారు.ప్రజాసంఘాల బాధ్యులు , నాయకులు, కార్యకర్తలు,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

# మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించిన కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.500ల జరిమానాను భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ విధించారు. వివరాలలోకి వెళితే .. 27.04.2022న గర్భిణీ స్త్రీకు సిజేరియన్ ఆపరేషన్ నిర్వహిస్తున్న సందర్భంలో ఎంఎన్ఓ గుర్రం లాల్‌ఖాన్ అనే వ్యక్తి అనస్థీషియా బాధితురాలైన మహిళ పట్ల అవమానకరరీతిలో ప్రవర్తించాడని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు 308/2022గా కేసు నమోదు చేయగా తుది తీర్పును న్యాయమూర్తి మంగళవారం వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగాభద్రాచలం మండలం అశోక్ నగర్ కాలనీకు బండాల ద్వారకకు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్ కి అప్లై చేయగా రూ.60,000ల విలువ గల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# పర్ణశాల ఆలయంలో భక్త రామదాసు కీర్తనల గానం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ఊహిత మ్యూజిక్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో భక్త రామదాసు కీర్తనల గాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి భక్తి పాటలను హైదరాబాదు నుంచి వచ్చిన అకాడమీ సభ్యులు పాటలు పాడుతూ శ్రీరాముని ఘనంగా ఆలపించారు. అనంతరం ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ అద్భుతంగా పాటలు పాడడం చాలా సంతోషదాయకమని, చిన్నపిల్లలు కూడా చూడముచ్చటగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి పాటలు ఘనంగా పాడి కీర్తించడం చాలా సంతోషమన్నారు. భవిష్యత్తులో కూడా మరెన్నో అద్భుతమైన కీర్తనలు పాడి రాములవారిని ఘనపరవాలని, ఈ అకాడమీ మరెన్నో ఉన్నత శిఖరాలు చేరాలని, అందుకు ఈ శ్రీరామచంద్రుల వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. అనంతరం ఊహిత మ్యూజిక్ అకాడమీ చైర్మన్ మెండెం రామారావు మాట్లాడుతూ ఎప్పుడు పిలిచిన మా గాన బృందం, అకాడమీ సభ్యులు పాటలు పాడేందుకు రాములవారిని కీర్తించేందుకు అందుబాటులో ఉంటామని, ఇందుకు సహకరించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రమాదేవి, పర్ణశాల ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊహిత మ్యూజిక్ అకాడమీ సభ్యులు సుమారు 50 మంది పాల్గొన్నారు.

# జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా అన్నదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ 42 వ పుట్టినరోజు సందర్భంగా టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాయి, మణిదీప్ ఆధ్వర్యంలో కూనవరం రోడ్డు నందు ఉన్న సరోజినీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ముందుగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే అజీమ్ మాట్లాడుతూ... నేటి నుండి భద్రాచలంలో టీం తారక్ భద్రాచలం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ భద్రాచలం గౌరవ సలహాదారులు విజ్జిగిరి రాజా కిరణ్, కోశాధికారి అనిల్, జాయింట్ సెక్రటరీ అరవింద్, ఎక్స్‌క్యూటివ్ మెంబెర్స్ దుర్గాప్రసాద్,కర్రీవిజయ్,కొల్ల విజయ్ పార్ధు, అభిరామ్, రాజు, శ్రీను, సంపత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ భద్రాచలం కార్యాలయం నందు వివిధ కేసులు నమోదైన వాహనాలను వేలం వేయనున్నట్లు సీఐ రహిమున్నీసా భేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఆసక్తి కలవారు గురువారం ఉదయం 10 గంటలకు కార్యాలయం వద్ద జరిగే వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి

**కార్మికులందరికీ సామాజిక భద్రత కల్పించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరటి ప్రసాద్**

**ములకలపల్లి మే 20 ప్రభాతవార్త :**



బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి తాహాశీల్ధార్ గున్యా నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. స్కీమ్ వర్కర్ల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికి సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి నిమ్మల మధు మాట్లాడుతూ.. కార్మిక హక్కులను, చట్టాలను భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. 45 రోజుల వ్యవధిలోనే కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తుల పై కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలన్నారు. సంపన్ను లకు సందీప్ పన్ను విధించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేసి కార్మికుల మెడకు గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసర్మించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నరాటి రమేష్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, (సిఐటియు) ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్కె జబ్బర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఒరుగంటి శ్రీను, ఏఐటియుసి మండల కమిటీ సభ్యురాలు పుష్పావతి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు గంటా శ్రీనివాస్, చిక్కుల శ్రీనివాస్, గద్దల మహేష్, పుల్లారావు, గోపగాని లక్ష్మీ నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్ గన్య నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సిపిఐ నేతలు

**ములకలపల్లి మే 20 ప్రభాతవార్త :**



ములకలపల్లి తహసీల్దార్ గా వచ్చిన గన్య నాయక్ ను సిపిఐ పార్టీ బృందం జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, మండల నాయకులు ఎంపీటీసీ బై జబ్బార్, నరాటి రమేష్, మహేష్, సమ్మయ్య, ఆటో యూనియన్ నాయకులు బుగ్గరాపు సత్యనారాయణ లు శాలువా తో సన్మానించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యల పరిస్కారం కోసం కృషి చెయ్యాలి విజ్ఞప్తి చేశారు.

## ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి

**వెంకటరమణ, జిల్లా రవాణా అధికారి**

**కొత్తగూడెం, మే 20 ప్రభాతవార్త:**

మంగళవారం జిల్లా రవాణా కార్యాలయంలో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై జిల్లా రవాణా అధికారి వెంకటరమణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.



## తహశీల్దార్ గా నియమితులైన వి. కృష్ణ ప్రసాద్

**కొత్తగూడెం/సుజాతనగర్ మే 20 ప్రభాతవార్త:**

సుజాతనగర్ నూతన తహశీల్దార్ గా నియమితులైన వి. కృష్ణ ప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



## బత్తుల వీరయ్య ను పరామర్శించిన రాఘవ

**కొత్తగూడెం/సుజాతనగర్, మే 20:**



మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య భార్య మృతికి బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు, మాజీ మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్కే అన్వర్ భాష, కొత్వాల సత్యం, ముత్యాల రమణమూర్తి చుంచుపల్లి ఎక్స్ ఎంపీపీ బాదావత్ శాంతి, కొత్త మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి మండలం బీఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, మండల పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి సుజాతర్ మండల కార్యదర్శి సత్యనారాయణ వినోద్, ఏనుగుల శ్రీను, ఎండి గౌస్ సురేందర్ తమ్మిశెట్టి అశోక్ ఎండి మజీద్ రెడ్డి బ్రదర్స్ పోకల నాగేష్, రమేష్, కొయ్యడ శీను, పెయింటర్ రాజేష్, కరాటి శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, హుస్సేన్, సురేందర్, సయ్యద్ హైమత్, బొందుగుల శ్రీధర్, నారకట్ల శేఖర్, పాల్వంచ మండల పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం తుం పూరి ప్రసాద్, ఆవునూరి చంద్రయ్య సుజాతనగర్ మండల మహిళా పార్టీ నాయకురాలు కనుకుంట్ల నిర్మల గడ్డం వెంకటేశ్వర్లు, ఎగ్బాల్ బీఆర్ఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



## ఉపాధ్యాయులకు ప్రారంభమైన వృత్యంతర శిక్షణ

**చుంచుపల్లి మే 20 ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఉపాధ్యాయులకు ఐదు రోజుల అనగా వృత్యంతర శిక్షణను చుంచుపల్లి సుజాతనగర్ మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ నందు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు, తెలంగాణ విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగం , ప్రాథమిక తరగతుల విషయాలపై డిజిటల్ టూల్స్ ద్వారా బోధన ,ప్రస్తుత తెలంగాణ ప్రాథమిక విద్యలో ఎదురవుతున్న సమస్యలు మొదలైన విషయాలపై శిక్షణ ఉంటుందని కోర్స్ డైరెక్టర్ చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ తెలియపరిచారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రెండు మండలాల ఎంఆర్పిలు పాల్గొనడం జరిగింది.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మ్యాచింగ్ గ్రాంట్ చెక్ అందజేత

**రుద్రంపూర్ మే 20 ప్రభాతవార్త:**

జీకే ఓసి ఈపి ఆపరేటర్ లేట్. మూల్చంద్ మణుగూరు పీకే ఓసిలో డంపర్ పై విధులు నిర్వహిస్తూ దురదృష్టవశాత్తు తేదీ.19.12.2024 న యాక్సిడెంట్ అయ్యి మరణించడం జరిగింది. మరణాంతరం సింగరేణి ఉద్యోగుల నెలసరి జీతం నుండి రూ 20/ చొప్పున రికవరీ చేసి కంపెనీ మొత్తంగా రూ 10,46,892/ రూపాయల చెక్కును లేట్. మూల్చంద్ సతీమణి హరిదేవి విశ్వకర్మ కు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అందజేశారు. మేనేజ్మెంట్ షేర్ రూ 10,00,000లను బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ఎఫ్.డి.ఆర్ (ఫిక్స్ డిపాజిట్ రిసిప్ట్) ను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... మూల్చంద్ విధి నిర్వహణలో మరణించడం చాలా బాధాకరమని, వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఏ.ఉపేంద్ర బాబు, ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్) బి శివ కేశవ రావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం శ్రీ రమేష్, జీకే ఓసి యాక్టింగ్ మేనేజర్ వివి మధుకర్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జీకే ఓసి సంక్షేమాధికారి ఎండి. ఖలీల్ అహ్మద్, జీకే ఓసి ఏఐటియుసి పిట్ సెక్రెటరీ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఐఎన్టియుసి పిట్ సెక్రెటరీ గోపు కుమార్, ఇతర యూనియన్ ప్రతినిధులు కే. రాములు, జె.గట్టయ్య, సిహెచ్. సాగర్, కే.సౌజన్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## రాజీవ్ యువవికాసం యూనిట్స్ లలో యస్.సి. వర్గీకరణ అమలు

**-ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు**

**-మోదుగు జోగారావు**

**కొత్తగూడెం టౌన్ , మే 20:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో, ముఖ్యనాయంకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువవికాసం యూనిట్స్ లో యస్.సి. వర్గీకరణ చేయాలని ఎవ్వరి గ్రూప్ ప్రకారం వారికి యూనిట్స్ మంజూరు చేయాలని మాదిగ జే.ఏ.సి. ఇచ్చిన వినతిపత్రానికి వెంటనే స్పందించి, రాజీవ్ యువవికాసం యూనిట్స్ లను యస్.సి.వర్గీకరణ ప్రకారం అమలుచెస్తామని ప్రభుత్వం ప్రకటించాన్ని, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపినారు. ల్యాండ్ సర్వేయర్ సెలెక్షన్స్ లలో కూడా యస్.సి. యస్. సి. వర్గీకరణ అమలు చేయాలని కోరినారు. ప్రభుత్వం వెంటనే బ్యాక్ లాంగ్ పోస్టులు విడుదల చేసి, ఆ నియమాకాలలో యస్.సి. వర్గీకరణ అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరి, డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఐ.శ్రీను, వి.సుధాకర్, గోపి, కుమార్, నరేష్ తదితరులు పాలుగోన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

## జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

రుద్రంపూర్ మే 20 ప్రభాతవార్త:

29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వం పై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేయాలని లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్ గుడెల్లి యాకయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక రుద్రంపూర్ ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ప్ల కార్డుతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలు తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మొద్దని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా వేతనాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని క్వాడ్లు పెట్టి నిర్ణయించారు నినదించారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో పాటు సింగరేణి పనిచేస్తున్న ఉద్యోగస్తులు పర్మనెంట్ కార్మికులు కాంట్రాక్టు కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గం అంతా ఒక్క తాటి మీద ఉండి సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి కుమార్, తాండ్ర విజయ్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో కార్మిక సంఘాలు నిరసన

కల్లూరు, మే 20, ప్రభాతవా ర్త

కల్లూరు మండల పరిధిలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు సంఘాలు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రి కార్మికులు ఐకెపి కార్యాలయం వద్ద వివోఏలు ,ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్లు, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ,స్వీపర్లు, ఆర్డీవో కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు కట్టబెట్టి కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ విధంగా కార్మికులపై చట్టం పేరుతో దాడి చేస్తుందని ప్రతి కార్మికునికి కార్మిక కనీస వేతన చట్టం ప్రకారం 26,000 ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు రాజశేఖర్, మండల నాయకులు మల్లేష్, ఆసుపత్రి కార్మికులు కృష్ణ, నాగమణి, సరోజినీ, ఐకెపి వివో ఎ ల సంఘం జిల్లా కన్వీనర్ వేము నాగమణి, జొన్నలగడ్డ కుమారి, మధ్యాహ్న భోజనం కార్మికులతోపాటు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని తెలిపారు.




# ఖమ్మంలో 8న జరిగే రాష్ట్రస్థాయి గిరిజన హక్కుల సదస్సును జయప్రదం చేయండి

## గిరిజన హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్

సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జూన్ 8వ తేదీన నిర్వహించ తలపెట్టినగిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరణ చేశారు. సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో మంగళవారం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ అధ్యక్షన కరపత్ర ఆవిష్కరణ జరిగింది. అనంతరంవారు మాట్లాడుతూ... తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి లని,గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి. ఎస్టీలకు ల 10 రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలిని ఎస్ టి లకు ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5 నుండి 14 నికి పెంచాలి తదితర డిమాండ్లతో కూడిన సమస్యలు సభలో చర్చించడం జరుగుతుందని రాజేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్. రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నందు నాయక్. సత్తుపల్లి మండల అధ్యక్షుడు కృష్ణా నాయక్. అజ్మీరా రామకృష్ణ నాయక్ కృష్ణ. రాము రాము నాయక్. వెంకటేశ్వరావు. చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

పెనుబల్లి, ప్రభాతవార్త,మే 20:



నందమూరి నట వారసుడు సీనియర్ ఎన్టీఆర్ మనవడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను పెనుబల్లి మండల ఎన్టీఆర్ టు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని బీసీ కాలనీ దగ్గర ఉన్న మసీదు నుండి ర్యాలీగా వీఎం బంజర్ రింగ్ సెంటర్ నలుమూలల ర్యాలీ నిర్వహించారు అనంతరం వి ఎం బంజర్ రింగ్ సెంటర్లో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పేదలకు పులిహోర, బట్టర్ మిల్క్,పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులురమ్మీ, సాంబ, మందడపు. అశోక్ కుమార్,గుంట్రు. ప్రసాద్,ఎర్రా. అజిత్,ఆచంటి. శ్రీనివాసరావు కొల్లి. నరేష్ నాగరాజు,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో 3.4 మి.మీ వర్షాపాతం నమోదు

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోమ వారం ఉదయం 8:30 నుంచి మంగళవారం ఉదయం 8:30 గంటల వరకు 6.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని వా తావరణ శాఖ వెల్లడించింది. కామేపల్లి మండలంలో 3.4 మిల్లీ మీటర్ల వర్షపాతం, సింగరేణి మండలంలో 2.8, నమోదైనట్టు చెప్పారు.అటు ఇతర మండలాల్లో ఎలాంటి వర్షపాతం నమోదు కాలేదని తెలిపారు.రాగల 2, 3 రోజుల్లో జిల్లాలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నా రు.




# 22న జిల్లా బాక్సింగ్ పోటీలు

కొత్తగూడెం టౌన్ మే 20 ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదీ నుంచి 27వ తేదీ వరకు సబ్ జూనియర్స్,జూనియర్,యూత్ విభాగాల్లో మంచిర్యాల జిల్లాలో "టైసన్ కప్ స్టేట్ ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్" జరుగుతుందని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు కోచ్ జీ.ఈశ్వర్ మంగళవారం తెలిపారు.అలాగే తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జూనియర్ 44కేజీల నుండి 60 కేజీల 7 విభాగాల్లో రాష్ట్ర జట్టు ఎంపిక చేసి గోవాలో జరిగే జాతీయ ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కావున అర్హత కలిగిన బాక్సర్లు ఈనెల 22వ తేదీన ఉదయం 7గంటల లోపు కొత్తగూడెం లోని ప్రగతి మైదానంలో జరుగు జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావాల్సిందిగా కోరారు.పూర్తి వివరాలకు కోచ్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ.ఈశ్వర్ కు సెల్ నెంబర్ 7893669676 కు సంప్రదించాలని కోరారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

పాల్వంచ టౌన్ మే 20 ప్రభాతవార్త:

జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో లాంగ్వేజ్ పండిట్ హిందీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ హిందీగా అప్గ్రేడ్ చేయడం జరిగింది వాటిలో 13 అనగా 31 పోస్టులు అప్గ్రేట్ కాకుండా మిగిలిపోయాయి అప్ గ్రేడ్ అయిన పోస్టుల్లో రోస్టర్ కం రిజర్వేషన్ కారణంగా 33 స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్టులు మిగిలిపోయాయి ప్యానల్ ఇయర్ ప్రకారం ప్రస్తుత విద్యా సంవత్సరంలో జూన్ 12వ తేదీలోపు పదోన్నతులు ఇవ్వాల్సి ఉంటుందని కానీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదు దానికి నిరసనగా మంగళవారం లాంగ్వేజ్ పండిట్ హిందీ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిగిలిపోయిన భాషా పండిత పోస్టులను స్కూల్ అసిస్టెంట్ హిందీ గా పదోన్నతులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ప్రధాన కార్యదర్శి చక్రవర్తి రాథోడ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి

భద్రాచలంక్రైం, మే 20, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ, కార్మిక, ప్రజా,వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, సిఐటియు నాయకులు గద్దం స్వామి లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్మికుల ఉద్యోగుల పొట్ట కొట్టే నిర్ణయాలు చేస్తోందని, ఇప్పుడున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల కార్మికులను ఇబ్బంది పెడుతూ కార్పొరేట్ సంస్థలకు మోడీ ప్రభుత్వం దాసోహం చేస్తోందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు ఎలక్ట్రికల్ నాయకులు కొలగాని రమేష్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును విద్యుత్ ఉద్యోగులందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు పి సంతోష్ కుమార్, ఎస్ అజయ్ కుమార్, టీ ముత్యయ్య, అప్పారి రాము, డి రామకృష్ణ, చంద్ర లీల, వెంకటలక్ష్మి, జి రామరాజు, మురళీకృష్ణ,బండి ప్రసాద్, రవి, సీతారాములు, కొనసా రవి ఇంకా సిఐటియు అనుబంధ సంఘాల రంగాల నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ గుండాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**అధికార మధంతో ఊగుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు.**

**బహిరంగంగా చంపుతామని బెదిరిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

**విలేకరుల సమావేశంలో పెంట్యల పుల్లయ్య ధ్వజం...**



**చింతకాని ప్రభాతవార్త మే 20**

అరాచక అధికార కాంగ్రెస్ పార్టీ గుండాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అధికార మదంతో కాంగ్రెస్ కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడుతున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య విమర్శించారు. మంగళవారం చింతకాని మండల కేంద్రంలోని జలగబోయిన కృష్ణ ఇంటి వద్ద విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ గ్రామాల్లో అధికార మదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఊగుతున్నారని ఆయన అన్నారు బిఆర్ఎస్ కార్యకర్త ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్శి బాలకృష్ణ ని కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ (ఆర్. కె)అధికారం ఫోన్ చేసి బూతులు తిడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెడితే నా కొడకా చంపుతా అని బహిరంగంగా బూతులు తిడుతూ చంపుతామని బెదిరిస్తున్న డ ని అటువంటి కాంగ్రెస్ గుండాల నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడలని ఆయన సూచించారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని భవిష్యత్తు రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. టిఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేసి మాట్లాడితే చూస్తూ కూర్చొమనీ తగిన శాస్తి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు మంకేన రమేష్ నాయకులు, పూర్ణయ్య కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి శెట్టి మనోహర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**చింతకాని ప్రభాత వార్త మే 20**



మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన కుటుంబానికి శెట్టి మనోహర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయాన్ని ప్రకటించి వారి యొక్క దాతృత్వాన్ని మరొకసారి చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పోలిశెట్టి రాధా భార్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతుంది. బాధపడుతున్న ఆమెకు ఆర్థిక సహాయం కింద శెట్టి మనోహర్ కుమారులు శ్రీకాంత్, సతీష్ స్నేహితుల ఆనంద్ నవీన్, దివాకర్, శ్రీను మురళి, హర్ష, లక్ష్మి , సాయి రాకేష్ తో కలిసి అండగా నిలిచారు. సోమవారం జరిగిన బాలాంజనేయ స్వామి ధ్వజస్తంభ వేడుకల్లో పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు రెండు లక్షల రూపాయలు భారీ విరాళాన్ని ఇచ్చిన శ్రీకాంత్ సతీష్, ఈ విషయం తెలుసుకొని మంగళవారం బాధిత కుటుంబ ఇంటికి వెళ్లి 30 వేల రూపాయలు అందించారు. వీలైనంత త్వరగా భవిష్యత్తులో కూడా తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శెట్టి సురేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కన్నెబోయిన కుటుంబరావు, గ్రామస్తులు శెట్టి మోహన్ రావు, కొలిపాక వీరబాబు, సకినాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండాల నుంచి దళితులను కాపాడండి

**నన్ను ఎవడు ఏమి చేయలేడు అంటు బెదిరిస్తున్న కాంగ్రెస్ నాయకుడు**

**ఏ పార్టీ అధికారంలో ఉన్న దళితులపై దాడులు ఆగట్లేదు**

**చింతకాని ప్రభాతవార్త మే 20**

కాంగ్రెస్ గూండాల నుంచి దళితులను కాపాడాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలిపారు చింతకాని మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన దళిత వ్యక్తి దర్శి బాలకృష్ణ పై అసభ్యకరమైన మాటలు మాట్లాడి బహిరంగంగా చంపుతానాని బెదిరిస్తూన్నా చింతకాని మండల ఆధిపత్య కుల అహంకారి,అధికార పార్టీ యూత్ చింతకాని మండల అధ్యక్షులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ ఆయన తెలిపారు ఇలాంటి పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న దళితులపై దాడులు ఆగట్లేదని ఆయన తెలిపారు ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, మధిర అసెంబ్లీ ఇంచార్జ్ దార్రెల్లి రమేష్, మండల అధ్యక్షులు ఉసికల నవీన్, బాధితులు దర్శి బాలకృష్ణ లు పాల్గొన్నారు.



## ముమ్మరంగా కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం

**మధిర మే 20 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మధిర పట్టణం మండల పరిధిలో విస్తృతంగా కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. మధిర మండల పరిధిలో మండల పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ పరిధిలో అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా ఆధ్వర్యంలో డివిజన్ కమిటీలు, గ్రామస్థాయి కమిటీలను నియమించే ప్రక్రియను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నారు. మంగళవారం మధిర పట్టణంలో క్లస్టర్ ఇన్చార్జిలు బోల్లెద్దు రాజేంద్ర, కరివేద రాంబాబు ఆధ్వర్యంలో 1, 8, 19వ డివిజన్లో డివిజన్ అధ్యక్షుల నియామకం కోసం సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో జిలుగుమాడు నుంచి డివిజన్ అధ్యక్షుడి పదవికి నలుగురు పోటీ పడగా, ఎనిమిదవ డివిజన్ కోరంపల్లి చంటి 19వ డివిజన్ బాణావత్ వెంకటరమణ నాయక్ ఏకగ్రీవంగా డివిజన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎన్నుకోవడం జరిగింది.. మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ జిలుగుమాడు నుంచి డివిజన్ అధ్యక్షుడి పదవికి నలుగురు దరఖాస్తు చేసుకోగా తదుపరి కార్యాచరణ కోసం దరఖాస్తులను టిపిసిసి అధ్యక్షుల వారికి ఇన్చార్జిల ద్వారా పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ మండల ఐ,ఎన్.టి.యు.సి అధ్యక్షుడు కోరంపల్లి చంటి, టీవీ రెడ్డి, యన్నం కోటేశ్వరరావు, ఎర్రగుంట రమేష్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఈఓ

**మధిర మే 20 ప్రభాతవార్త**



ప్రాథమిక విద్యారంగ బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో భాగంగా ఈ నెల 20 నుండి 24 వరకు మధిర మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణా తరగతులను మంగళవారం స్థానిక సిపిఎస్ పాఠశాల ఆవరణలో మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులందరూ పాల్గొని శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు .ఈ శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్స్ గా ఎండి జమీర్, ఎండి.రఫీ విశ్వనాథం ,పిల్లి నరసింహారావు ఎస్.కె. హసీనా, డి. మహేంద్ర కుమార్ , ఎండి. మహమ్మద్ , వివిఎన్రాజు వ్యవహరిస్తున్నారు.




## బోధనలో నైపుణ్యం పెంచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చు

**ఎంఈఓ దామాల.**

**బోనకల్, ప్రభాత వార్త :**

బోధనలో నైపుణ్యం పెంచుకుంటే తరగతి గదుల్లో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని ఎంఈఓ దామాల పుల్లయ్య తెలిపారు. మండలంలోని రావినూతల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల వృ త్యంతర శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ బోధనలో నైపుణ్యాలు పెంచేందుకుగాను రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారినప్పుడే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు . ఈ కార్యక్రమంలో ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## తెదేపా మండల అధ్యక్షుడిగా తేలుకుంట్ల

**చింతకాని ప్రభాతవార్త మే 20**



చింతకాని మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా పాతర్లపాడు గ్రామానికి చెందిన తేలు కుంట్ల శ్రీనివాసరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు చింతకాని టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల విస్తృత సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుల కమిటీల పరిచయ కార్యక్రమం జరిగింది ..అనంతరం ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అరహ కమిటీ కన్వీనర్ శ్రీ వాసిరెడ్డి రామనాథం మధిర నియోజకవర్గ గ్రామ మండల కమిటీల పరిశీలకులు గుత్తా సీతయ్య , బోనకల్ మండలం కమిటీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చింతకాని మండల సీనియర్ నాయకులు గోపాలరావు పెంట్యాల రామారావు మల్లెల సత్యనారాయణ మల్లెల వెంకటేశ్వర్లు గంటా సత్యనారాయణ కూచిపూడి సుధాకర్ లగడపాటి నాగేశ్వరరావు వారితోపాటు 16 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు వీరికి నియామక పత్రాన్ని డాక్టర్ రామనాథం గుత్తా సీతయ్య అందించారు



# సింగరేణి భవిష్యత్తుకు యువతరం అధికారులు బాసటగా నిలవాలి

**-మూడేళ్లలో అనుభవజ్ఞులైనఅధికారులందరి పదవీ విరమణ**

**-యువ అధికారులకు సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన, ఆచరణ అత్యవసరం**

**-సింగరేణి చరిత్రలో తొలిసారిగా 762 మంది మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లలకు సీ ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం**

**-కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ చర్యలకు అధిక ప్రాధాన్యత**



కొత్తగూడెం మే 20 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో రానున్న మూడేళ్లలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ సింగరేణి అధికారులు ఇప్పటి నుండే సంస్థ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, వ్యాపార విస్తరణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని, సంస్థ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులైన మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లతో ఆయన మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్తవ్య ప్రబోధం చేశారు. అన్ని ఏరియాల నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 762 మంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుత బొగ్గు ధర దేశంలో ఏ ఇతర బొగ్గు కంపెనీల కన్నా చాలా ఎక్కువగా ఉందని, కనుక వినియోగదారులు తక్కువ ధరకు బొగ్గు లభించే వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చాలా ప్రమాదకరం కనుక కనీసం టన్నుకు వెయ్యి రూపాయలు తగ్గించే విధంగా సింగరేణి వ్యాప్తంగా ఉత్పాదకత పెంచాలని, ఉత్పత్తి వ్యయం తగ్గించాలని, ఇందుకు యువ అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాత గనులు కొన్ని మూతబడుతున్న నేపథ్యంలో, ఒడిశాలోని నైనీ బ్లాకు, కొత్తగూడెంలో వి కే ఓ సి, ఇల్లందులో జె కే ఓసి, బెల్లంపల్లిలో గోలేటి ఓసిల నుండి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నామని, తద్వారా 20 మిలియన్ టన్నుల అదనపు ఉత్పత్తి సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. కనుక ఈ ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టడానికి సింగరేణి సంస్థ ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు. కానీ రానున్న కాలంలో సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. పర్యావరణ ఆంక్షలు, బొగ్గు నిల్వల తరుగుదల వల్ల మరో 20 ఏళ్లలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, తద్వారా బొగ్గు ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. కనుక సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తిదారులకు సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తున్నందువల్ల ఈ రంగంలో సింగరేణి మంచి అవకాశాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఇతర ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని, దీనికోసం మూడు ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. అవసరమైతే ఇతర కంపెనీలతో కలిసి జాయింట్ వెంచర్ గా కూడా ఈ రంగాల్లో ముందుకు వెళ్తామన్నారు. ఇప్పటికే సింగరేణి ఓవర్ బర్డెన్ నుంచి ఇసుక తయారీ యూనిట్లను ఏర్పాటు చేసిందని, అలాగే ఫ్లై యాష్ నుండి, కార్బన్ డయాక్సైడ్ నుండి ఇతర ఉత్పత్తులు సాధించడానికి రంగం సిద్ధమైందన్నారు. దీనికి ముందస్తుగా సింగరేణి ప్రాంతంలో జియో కెమికల్ లేబరేటరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారు 20వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనిలో సింగరేణి కనీసం నాలుగు నుంచి ఐదు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పూనుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2000 మెగావాట్లకు పెంచుతున్నామని, ఒడిశాలో మరో 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలో అత్యధిక థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా సింగరేణి నిలవబోతుందన్నారు. సింగరేణి బహుముఖ విస్తరణ చర్యల పైన, ఆర్థిక స్థితిగతుల పైన భవిష్యత్తులో సింగరేణికి నాయకత్వం వహించనున్న నేటి యువ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్న ఉద్దేశంతోటే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ల ద్వారా వివిధ విషయాలను లోతుగా వివరించారు. ఆ తరువాత ఏరియాల నుండి యువ అధికారులు తమ సలహాలను, సూచనలను, సందేహాలను కూడా వ్యక్తం చేశారు. సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. కొత్తగూడెం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఛైర్మన్ తో పాటు, డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, జీఎం సి పి పి మనోహర్, కార్పోరేట్ జీఎం లు ఇంకా వివిధ విభాగాల అధికారులు, హైదరాబాద్ కార్యాలయం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, అన్ని ఏరియాల జీఎం లు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం

**వార్త కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్**

**-రోగులకు వైద్యం అందించనప్పుడు ఎందుకు ఇక్కడ అంటూ మండిపాటు**

**-పద్ధతి మార్చుకోకపోతే దూరంగా ట్రాన్స్‌ఫర్ చేస్తా అని హెచ్చరిక**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

వార్త జాతీయ దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన "అయోమయం అగమ్యగోచరం" అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు. వెంటనే బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. బూర్గం పహాడ్ ప్రభుత్వ వైద్యశాలలో మార్చుకోకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు. వైద్యులు, సిబ్బంది పనితీరుపై తీవ్ర అసహనం ,ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పోల్చుకుంటే బూర్గం పహాడ్ సి హెచ్ సి పనితీరు గుండు సున్నా అని మండిపడ్డారు. ఆసుపత్రిలో వైద్యులు లేక మ్యూజియంగా మారిందని, పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని, ఇదే చివరి హెచ్చరికని ఈసారి చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. దీంట్లో హెడ్ నర్స్ రోగులు సరిగా రావడం లేదని చెప్పే ప్రయత్నం చేయగా .. మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరు సరిగ్గా పనిచేస్తే రోగులు ఎందుకు రారని రోగులు రావడంలేదని వైద్యశాలకు రాకుండా నిద్రపోతున్నారా ... జీతాలు సరైన సమయంలోనే తీసుకుంటున్నారు కదా అని చెప్తూ ... తాను కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ నా దగ్గరకు ప్రజలు రావడం లేదని నేను ఇంట్లో పడుకుంటే సరిపోతుందా ... నేనే ప్రజల దగ్గరకు వెళ్లాలి ... అలాగే మీరు కూడా రోగులకు





సరైన వైద్యం అందిస్తుంటే రోగులు సంఖ్య ఎందుకు పెరగదు అని ప్రశ్నించారు. ప్రతిరోజు ఏదో ఒక విధంగా వైద్యశాల కు సంబంధించి పర్యవేక్షణ చేస్తుంటానని ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్యశాల సూపరింటెండెంట్ సరిగ్గా రాకపోతే సరిగ్గా పనిచేయకపోతే మిగతావారు ఎలా వస్తారని, పనిచేస్తారని ప్రశ్నించారు. అనంతరం వైద్యశాల పునర్నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత తొందరలో శంకుస్థాపనకు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సంబంధిత కాంట్రాక్టర్‌కు డిసిహెచ్ ఎస్.రవిబాబుకు సూచించారు.

# సెగ్మెంట్లో ఏడు చెరువులకు రూ.31కోట్లు

మధిర మే 20 ప్రభాతవార్త

మధిర నియోజకవర్గంలో ఉన్న పెద్ద చెరువులను అభివృద్ధి చేసి పర్యాటకంగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు ప్రధాన చెరువులు ట్యాంక్ బండ్ల నిర్మాణం అభివృద్ధి మోలిక ఏర్పాట్ల కల్పనకు గాను రూ.30.60 కోట్ల నిధులను మంజూరు చేస్తూ మంగళవారం తెలంగాణ టూరిజం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయెస్ రంజన్ జీవో విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని చింతకాని చెరువుకు రూ.7.90 కోట్లు, మాటూరు చెరువుకు 90 లక్షలు, చిరు మరి ట్యాంక్ కు 2.90 కోట్లు, ముత్తారం చెరువుకు రూ.8.95 కోట్లు, కలకోట చెరువుకు 7.05 కోట్లు, మధుర మండలం బయ్యారం చెరువుకు రూ.2.90 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. పూర్తిస్థాయిలో నిధుల కేటాయింపు జరగడంతో త్వరలోనే ఈ పనులను ప్రారంభించేందుకు అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం చేపట్టబోతున్న చెరువుల అభివృద్ధి ద్వారా పర్యాటకంగానే కాకుండా స్థానికంగా ఉన్న వ్యవసాయ రంగానికి భూగర్భ జలాలను పెంచే దిశగా దోహదపడుతుందని నియోజకవర్గ పరిధిలోని రైతాంగం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మధిర నియోజకవర్గం లో మోలిక వసతుల కల్పనతో పాటు మోడల్ నియోజక వర్గంగా విద్య వైద్యం రవాణా వ్యవసాయ రంగాలను బలోపేతం చేస్తూ స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రణాళిక యుతమైన కార్యచరణలను అమలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

# గురుకుల కళాశాలను సందర్శించిన కలెక్టర్

బూర్గంపహాడ్,ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ప్రధానంగా మంచినీటితో పాటు పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. గురుకుల చుట్టు ప్రక్కల మునగ మొక్కలతో పాటు పలు మొక్కలు నాటాలి అని ఆదేశించారు. ఇంకుడుగుంతలను పరిశీలించి పలు ఇంకుడు గుంతలు నిర్మించాలి అని సూచించారు. సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి,ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు భద్రత పెంచాలి అని సూచించారు.పలు నిర్మాణాల కట్టాడాలు చేయాలి అని పాఠశాలల ప్రారంభ సమయానికి పనులు పూర్తి కావాలని ఐటీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది దితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ ప్రజల అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**-కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

చర్ల, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చర్ల మండలం లోని చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన చెన్నాపురంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన ఈ గ్రామంలో ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.అనంతరం గ్రామస్తులందరితో సమావేశమై అక్కడ నివసించే మహిళలకు,చిన్న పిల్లలకు దుస్తులతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను కూడా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలోని 90 కుటుంబాలలో నివసించే యువత,పిల్లలు మరియు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ,ఎస్సై లు కేశవ,నర్సి రెడ్డి మరియు సీఆర్‌పీఎఫ్,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులు నిద్రపోతున్నారా?

**ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ కోర్సులను పునరుద్ధరించాలి**

**ఎస్సీ గురుకుల జోనల్ ఏఆర్సీఓ కి వినతి**

**ఖమ్మం విద్యా విభాగం మే20, ప్రభాత వార్త:**

ఇంటర్ కోర్సును మూసి వేస్తూ రాష్ట్ర గురుకుల సెక్రెటరీ తీసుకున్న నిర్ణయం వల్ల దళిత విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతున్న ప్రమాదం ఏర్పడిందిని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మండిపడ్డారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకుల లలో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ ఎస్సీ గురుకుల జోనల్ ఆఫీస్ ఏఆర్సీ ఓ కి వినతి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే స్తోమత లేకపోవడం తో ఎస్సీ గురుకులాల్లో చదువుదామనుకునే విద్యార్థులకు ఇంట ర్ విద్యను దూరం చేయడం సమంజ సం కాదన్నారు . ముగ్గురు మంత్రులు నటువంటి ఉమ్మడి జిల్లాల్లో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఎస్సీ బాలికల బాలుర గృహాలలో ఇంటర్ విద్య దూరం చేస్తున్న మంత్రులు నిద్రపోతున్నారా? అని మంత్రులను ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన ఇంటర్ విద్యలో 12 ఎస్సీ గురు కులాల్లో 8 ఎస్సీ గురుకులాలు బాలిక "లవే కావడం దుర్మార్గమైన చర్య అన్నారు.బాలిక ల విద్యకు ప్రోత్సాహాన్ని ఇస్తామనిడం బజాయించే ప్రభుత్వం దళిత బాలిక లకు ఇంటర్ విద్యను దూరం చేసే దుశ్చ ర్యకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 12 ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను ఈ విద్యా సంవత్సరం నుంచి యథాతథంగా ప నరుద్ధరించకపోతే విద్యార్థి ప్రజా ఉద్యమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించి రాష్ట్ర గురుకుల సెక్రటరీ దు శ్చర్యాలను ఎండగడతాం. ఎస్సీ గురు కులాల్లో ఈ నెల 20 వ తేదీ తో అడ్మిషన్ల ఆన్లైన్ ప్రక్రియ ముగియనుండగా ఈ తేదీ ని మరో రెండు వారాలు పొడిగించి 12 ఎస్సీ గురుకులాల్లోనూ అడ్మిషన్ల ఆన్లైన్ ప్రక్రియ జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు యశ్వంత్ ,ప్రసాద్ , పేరాల వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## మహిళా మార్ట్ ఉత్పత్తులను పరిశీలించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ మే 20 ప్రభాత వార్త**



ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా సమాఖ్య సభ్యులు సొంతంగా తయారు చేసిన వస్తువులను మహిళా మార్ట్ లో ఏర్పాటు చేయడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని నగర మేయర్ తెలిపారు. తయారు చేసిన ఉత్పాతలను వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ఈమార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మెప్మా డి ఎం సి సుజాత, ఏఎంసి సుజాత: సి ఓ లు మహిళా సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సామాజిక మాధ్యమాల్లో ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రచారం కల్పించాలి**

**హెచ్ఐవి హెల్ప్ లైన్ నెంబర్ 1097 కు ప్రాచుర్యం కల్పించాలి**

**హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, మే 20, ప్రభాత వార్త:**

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పన, హై రిస్క్ ఏరియాలో తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..జిల్లాలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఎన్ని స్వచ్ఛంద సంస్థలు ఉన్నాయి, ఎయిడ్స్ నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణపై వాటి పని తీరు, వివరాలను పర్యవేక్షించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ముందుగా జిల్లాలో ఎయిడ్స్ హెచ్.ఐ.వి. వ్యాధి పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, హై రిస్క్ ఉన్న వర్గాలలో పెళ్లికి ముందు తప్పనిసరిగా పరీక్షలు చేసుకునేలా చూడాలని అన్నారు.తల్లికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు ముందుగానే తెలిస్తే బిడ్డకు వ్యాపించకుండా నిరోధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రదర్శించేలా చిన్న చిన్న వీడియోలు, ఫోన్ మెసేజ్ తయారు చేయాలని అన్నారు. ప్రతి నెలా ఇటువంటి ఫోన్ మెసేజ్ వీడియోలను గ్రామ వాట్సప్ గ్రూపులలో ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. సరైన చికిత్స తీసుకొనే విధంగా, వచ్చిన వ్యాధి ఇతరులకు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నమోదవుతున్న కేసుల నియంత్రణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.హెచ్ఐవి ఎయిడ్స్ హెల్ప్ లైన్ 1097 పట్ల ప్రాచుర్యం కల్పించాలని ఆసుపత్రిలో రిసెప్షన్, మందుల షాపు, క్యాంటీన్ వంటి వివిధ ప్రదేశాలలో పాంప్లెట్ లను ఉంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలకు నిర్వహించే ఆరోగ్య సమావేశాల్లో ఎయిడ్స్ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఎయిడ్స్ వ్యాప్తి నియంత్రణకు విస్తృత ప్రచారంతో, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి నిర్ధారణ తర్వాత బాధితులతో కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు కూడా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మందులు రెగ్యులర్ గా అందించి వాడే విధంగా చూడాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు రెగ్యులర్ గా మందులు తీసుకోవాలని, వారిని ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల మందులను సబ్ సెంటర్ల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. పి. వెంకట రమణ, ఏ.ఆర్.టి. సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. పి. మోహన్ రావు, డేటా మేనేజర్ పి. శ్రీకాంత్, ఏ.పి.పి.ఏ., సి.ఎస్.సి. సి.ఎల్.హెచ్. లు, కౌన్సిలర్ లు, సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉదారి రంగమ్మ గారికి ఘన నివాళులర్పించిన దాసరి పూర్ణ

**ఖమ్మం కార్పొరేషన్ మే 20 ప్రభాతవార్త**



ఖ.మ్మం నగరంలోని 25వ డివిజన్లో పాకబండ బజార్ కు చెందిన ఉదారి సత్యానందం మాతృమూర్తి అయినా ఉదారి రంగమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి 25వ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దాసరి పూర్ణ, నగర బీసీ సెల్ నాయకులు బందారు శ్రీను, పల్లెబోయిన నరసయ్య, డివిజన్ ఎస్సీ సెల్ నాయకులు పంది నరేష్ , బొడ్డు మధు,డివిజన్ మహిళలు బొడ్డు మోనిక, దగ్గుపాటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరితగతిన పరిష్కారించాలి

**సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, మే 20, ప్రభాతవార్త:**

ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. రికార్డుల ప్రకారము ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 735 నమోదవగా, 29 కేసులు ఎఫ్ఐఆర్, 101 కేసులు ఛార్జ్ షీట్, 562 కేసులు జడ్జిమెంట్, మిగతా కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. 713 కేసులకు పరిహారం మంజూరు అయిందని అన్నారు. ఇందులో 247 ఎస్టీ బాధితులు, 532 ఎస్సీ బాధితులు, మొత్తంగా 779 మంది బాధితులకు 11 కోట్ల 16 లక్షల 68 వేల రూపాయల పరిహారం మంజూరు అయినట్లు తెలిపారు.తదుపరి సమావేశం మూడు నెలలకు నిర్వహించి సభ్యులందరూ విధిగా హాజరు అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఆర్డీవోలు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, ఏ.సి.పి.లు ఎం. ఏ. రహమాన్, ఏ. రఘు, తిరుపతి రెడ్డి, కమిటీ సభ్యులు గుంతేటి వీరభద్రయ్య, జె. దాస్ మహరాజ్, తూరుగంటి అంజయ్య, కీసర రాంబాబు, అన్నం శ్రీనివాసరావు, మనికంటి వెంకట్, కలెక్టరేట్ సూపరిండెంట్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కథల పోటీలో మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు బహుమతి

**ఖమ్మంకల్చరల్,మే20, ప్రభాతవార్త;**

ఖమ్మానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త మంత్రిప్రగడ శ్రీనివాసరావుకు రాష్ట్రస్థాయి కథల పోటీలలో బహుమతి లభించింది. ఆదివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన కథానిక పురస్కార ప్రదానోత్సవం సభలో మంత్రి ప్రగడ శ్రీనివాసరావుకు సీనియర్ పత్రికా సంపాదకులు కె. రామచంద్రమూర్తి, ప్రముఖ సినీ దర్శకుడు బి నరసింగరావు, ట్రస్ట్ చైర్మన్ ఎమ్ ఎల్ కాంతారావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మంత్రి ప్రగడ శ్రీనివాసరావు రాసిన కాలుష్య నియంత్రణ పై వైవిధ్య భరిత కథ సమిధకు ఈ పురస్కారం లభించింది. గతంలో శ్రీనివాసరావు రాసిన మట్టి మనిషి కథకు వైజాగ్ సాహితీ సంస్థ వారు జాతీయస్థాయి ప్రథమ బహుమతిని అందించగా , దోషి కథ ఉషా సాహితీ మాస పత్రికలో ప్రత్యేక పురస్కారాన్ని శ్రీనివాసరావు అందుకున్నారు. మంత్రి ప్రగడ శ్రీనివాసరావు వాక్చాతుర్యంతో సభా నిర్వాకునిగా , కథల రచయితగా, కవితల రచయితగా, సన్మాన పత్రాల రచయితగా , ఉపాధ్యాయునిగా పలు విభాగాలలో అత్యుత్తమ రచనా నైపుణ్యాలతో అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. సినీ కథ రచయితగా ఎదగాలన్న తపనతో మంత్రి ప్రగడ శ్రీనివాసరావు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేను ప్రవృత్తి రీత్యా పలు పత్రికలలో జర్నలిస్టుగా పనిచేసి పలు వ్యాసాలు, వార్తా కథనాలు వ్రాసాను. 23 సంవత్సరాల క్రితం దినపత్రికలో ఓ గుండె నీరయింది..ఓ మోడు చిగురించింది అనే మానవీయ కథనం పతాక శీర్షికతో ప్రచురితమై, ఓ జీవితానికి పునర్జన్మ నివ్వడమే కాకుండా, ఆ వాస్తవ గాథ నాటకంగా, సినిమాగా రావడం..ఆ కథనానికి పలు అవార్డులు, సత్కారాలు అందుకోవడం నా రచన వ్యాసాంగంలో మరపురాని ఓ మైలురాయి.. విశాఖ సంస్కృతి మాసపత్రిక నిర్వహించిన కథల పోటీలో మ(ట్టి)ట్టె మనిషి కథకు ప్రథమ బహుమతి, ఉషా పత్రికలో దోషి కథ ప్రచురణ, అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలో విజేతగా పురస్కారాలు అందుకున్నాను. భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ నిర్వహించిన కథానికల పోటీలో నా కథానిక సమిధ కు ప్రోత్సాహక పురస్కారం ఇవ్వడం ఎంతో ఆనందాన్నిచ్చింది. సామాజిక స్పృహ, బాధ్యతతో మానవీయ విలువలు, మానవ, కుటుంబ సంబంధాల పెంపుకు, రావాల్సిన సమాజ మార్పుకు మరిన్ని మంచి రచనలు చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు.

# ప్రజల ఆదరణ ముఖ్యం

- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు
- అస్పత్రికి వచ్చే ప్రజలపట్ల మర్యాదగా నడుచుకోవాలి
- మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రి వైద్యులు, సిబ్బందితో సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 20 :*

ప్రజలకు ప్రభుత్వ అస్పత్రిలో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బంది మంచి పలకరింపుతో వైద్య సేవలు అందజేయాలని, ప్రజల అదరణ ముఖ్యమని, శానిటైజ్ కార్మికులు అస్పత్రిని సొంత ఇంటిలా చూసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. వారు మంగళవారం




మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది, శానిటైజ్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంచి పలకరింపుతోనే ఆరోగ్య సమస్యలు నయం అవ్వాలన్నారు. ప్రజలకు అస్పత్రిలో మంచి సర్వీస్ అందజేస్తూ ప్రభుత్వ అస్పత్రిపై నమ్మకం కలిగే విధంగా పనిచేయాలన్నారు. ప్రతి రోజు అస్పత్రిని శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల చులకన భావంతో ప్రవరిస్తే సహించేది లేదని వారిపై చర్యలు తప్పవని అన్నారు. అస్పత్రికి వచ్చే ప్రజలపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ త్వరలోనే కొత్తగా స్పెషలిస్టు డాక్టర్లను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అస్పత్రికి అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసి సివిల్ వర్క్స్ కూడా పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు త య ా ర ు చే య ు న ు న్న ట్లు తెలిపారు. ఇప్పటికే అస్పత్రిలో ప్రతి రోజు ఓపీ 500కు పెరిగిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 57 మంది గర్భిణీస్త్రీలకు ఆపరేషన్ లేకుండా నార్మల్ డెలివరీలు అయ్యాయని, తల్లి బిడ్డలు క్షేమంగా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారని ఇదే పద్దతిలో మర్ని ఎన్నో నార్మల్ డెలివరీలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, సూపరిండెంట్ డాక్టర్ సునీల్, డాక్టర్ గౌరి ప్రసాద్, నేత్ర వైద్యులు సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.




## పినపాక ఎమ్మెల్యే పాయం భూమి పూజ

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*



మణుగూరు మున్సిపాలిటీలోని శివలింగాపురం గ్రామంలో రూ.35లక్షల అంచనా వ్యయంతో సైడ్ డ్రైజేజీ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులు పూర్తి నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.ప్రసాద్, ఏఈ సత్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరినాకీ నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, సౌజన్య, కూచిపూడి బాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా గోదావరిలో ఇసుకతవ్వకాలు

- సీపీఎం రాష్టకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*

మణుగూరు సబ్‌డివిజన్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గోదావరి మధ్యలో ఇసుకతవ్వకాలు జరుగుతున్నాయని, ఇసుకదందా వలన పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుందని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గిరిజనుల పట్టాభూముల్లో పేరుకుపోయిన




ఇసుకమేటలను గిరిజనుల అనుమతితో తవ్వకాలు నిర్వహించాలని, ఇసుక సొసైటీలపేరుతో ఇసుక తవ్వకాలు జరపాలని అనుమతులిస్తే అందుకు విరుద్ధంగా నడిగోదావరిలో ఇసుక తవ్వుతున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా గోదావరి మధ్యలో ఇసుక తవ్వడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పాడుతుందన్నారు. జిల్లా యంత్రాంగం ఇసుకదందాపై ప్రత్యేక దృష్టిపెట్టి నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాకమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇసుకతవ్వకాలను పరిశీలిస్తామని, పూర్తిస్థాయి నివేధికను జిల్లా కలెక్టరుకు, ఇతర అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

## మణుగూరులో తిరంగా ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*




ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా మణుగూరు పట్టణంలో భారతసైన్యానికి సంఘీభావం తెలుపుతూ కులమతాలకు అతీతంగా, వివిధపార్టీల నాయకులు, ముస్లిం సోదరులు, వ్యాపారస్తులు, యువత, విద్యార్థులు, మాజీ సైనికులు, మహిళల ఆధ్వర్యంలో తిరంగార్యాలీ నిర్వహించారు. జాతీయజెండాలు చేతపట్టి భారతమాతాకీ జై, వందేమాతరం అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీని అంబేద్కర్ సెంటర్ నుంచి సినిమాహాల్ సెంటర్, తెలంగాణ చౌరస్తా మీదుగా సురక్షాబస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి మోదీ వ్యూహంతో వ్యవహరించి భారతసైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను, ఆర్మీబేస్‌లను ధ్వంసం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, జీవీకే మనోహర్, పొడియం బాలరాజు, పున్నం భిక్షపతి, లింగంపల్లి రమేష్, కట్టా నారాయణ, కుర్రి నాగేశ్వరరావు, అబ్దుల్ రవూఫ్, సిరాజ్, దోసపాటి నాగేశ్వరరావు, బండారి నర్సింహారావు, పాల్వాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరులో పర్యటించిన

# ఎమ్మెల్యే పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

- సింగరేణి బ్లాస్టింగ్‌లతో దెబ్బతిన్న ఇండ్లు పరిశీలన
- మా గ్రామాల్లో ప్రజలు దుమ్మూధూళితో అనారోగ్యం పాలవుతున్నాం
- రాజుపేట, పీకే-Iఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*

మణుగూరు మున్సిపాలిటీలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వారు రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల్లో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వలన దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. సింగరేణి సంస్థ మణుగూరు



ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వలన తమ గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా దెబ్బ తింటున్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వలన వచ్చే దుమ్మూధూళితో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని, మంచినీరు కూడా కాలుష్యమవుతుందని, ప్రతిరోజు ఏదోఒక సమస్యతో ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని, తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్‌జితేష్ వి పాటిల్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్ వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మణుగూరుఓసీ విస్తరణ కోసం భూములు ఇచ్చే రైతుల ఇండ్లు కూడా ఉన్నాయని, తమ గ్రామాలకు దగ్గరగా బ్లాస్టింగ్ జరుగుతుందని, సింగరేణి బ్లాస్టింగ్ ఎఫెక్ట్ వలన ఎంతో ఇబ్బంది పడుతున్నామని, తమ గ్రామాలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్నిరకాలుగా ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్‌జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని, సింగరేణి సంస్థ యాజమాన్యం గ్రామల్లో రోడ్ల నిర్మాణం, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, మంచినీటి పైపులైన్ వంటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్ సుందర్, ఎంఎన్‌జీ ఓసీ పీవో శ్రీనివాసచారి, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఇరిగేషన్ డీఈ బి.రమేష్ బాబు, ఏఈ సత్య, ఎంపీవో వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే20 :*



మణుగూరు ప్రధమిక వ్య వ సా య ు న హ ా కా ర సంఘం కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా రైతులకు జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ తాతారావు, ఏవో రాహుల్‌రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ సుజాత, మణుగూరు సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఏఈవో లక్ష్మణరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కూచిపూడి బాబు, శివసైదులు, పాతూరి వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారని వారికే పదవుల్లో ప్రాధాన్యత

- పార్టీ బలోపేతంకై కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత ప్రమోద్



**ఇల్లందు, మే 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మారకుండా ఉన్న వారికే పదువులలో ప్రాధాన్యత ఉంటుందని జిల్లా అబ్జర్వర్లు, టిపిసిసి ఉపాధ్యక్షులు డా. శ్రవణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే కోరం కనకయ్య లు స్పష్టం చేశారు. మంగళవారం పాత బస్టాండ్ లోని ఐత ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం, మండలం,టేకులపల్లి మండలాల కాంగ్రెస్పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే చరిత్ర అని,పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మనమందరం కాంగ్రెస్ పార్టీలో ఉండడం మన అదృష్టమన్నారు. బడుగు, బలహీన, వర్గాలను కలుపుకొని పోయేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, టీపీసీసీ అధ్యక్షుడు రాష్ట్రంలో ప్రతి మండలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలని ఆలోచన చేయడం సంతోషకరమన్నారు. 2017 నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వారికే పదవులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీలో పదవులు తీసుకొని పార్టీ కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు. కష్టసుఖాల్లో పార్టీని నమ్ముకొని క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలు, సమస్యలతో ఉన్నవారికి పదవుల రూపంలో గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అధిష్టానం, టిపిసిసి సూచనల మేరకు ఇల్లందు పట్టణం, మండలం, టేకులపల్లి మండలం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నామినేట్ పోస్టులకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నారో, ఏ స్థాయిలో సేవ చేశారో వివరాలు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను గాంధీ భవన్ కు తీసుకువెళ్లి పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. సామాజిక న్యాయం పాటిస్తూ అధిష్టానం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, సూర్యం, తాటి బిక్షం, దల్ సింగ్, రెడ్యా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ రక్షణ సదస్సుకు భారీగా తరలి రండి

-25న భద్రాచలం పట్టణంలో...
ముఖ్యఅతిథిగాఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రాక
-రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో అద్దంకికి ఆత్మీయ సన్మానం
-జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి

**ఇల్లందు,అర్బన్, మే 20 , ప్రభుతవార్త :** భారత రాజ్యాంగంపై మనువాదులు చేసే కుట్రలను తిప్పి కొట్టడానికి భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు పేరిట ఈనెల 25న భద్రాచలం పట్టణంలో జరిగే సదస్సుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఇల్లందు పట్టణంలో సింగరేణి గ్రౌండ్ లో ఇల్లందు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, భద్రాచలం నియోజకవర్గ నాయకులు రుంజా సుమన్ లతో కలిసి పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సంబంధించిన కరపత్రాలను



ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చాలని మనువాదుల కుట్రలను వ్యతిరేకిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్యఅతిథిగా, ప్రధాన వక్తగా బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇటీవల ఎమ్మెల్సీ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అద్దంకి దయాకర్ కు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు దీనిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బల్లెం లక్ష్మణ్, సందా ప్రవీణ్, పట్టణ కార్యదర్శి అబ్బూరి సునీల్, నాయకులు మేడిపల్లి బాబురావు, అంబటి కొండలరావు, పిల్లి బాబురావు, వేమూరి రాజు, గుండమల్ల నాగేంద్రం, దేవీ నాగేశ్వరరావు

# జే కే ఓసి కార్మికుల ట్రాన్స్ఫర్స్ ఆపాలి

**ఇల్లందు అర్బన్, మే 20, ప్రభాతవార్త:**



ఇల్లందు ను కాపాడుతాం, కార్మికుల ట్రాన్స్ఫర్లు ఆపుతామని చెప్పిన గెలిచిన సంఘాలు కార్మికులు ట్రాన్స్ఫర్ అవుతుంటే చోద్యం చూస్తున్నాయన్నారు. పూసపల్లి ఓసి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ వచ్చిన తరువాత కొత్త ఓసి లో తమకు భవిష్యత్ ఉంటుందని, ఇక ట్రాన్సఫర్ లు లేకుండా ఉంటామని కార్మికులు భావించారు. గెలిచిన సంఘాలు నాయకులు కూడా ఒక్క కార్మికుడిని ఇక్కడినుండి ట్రాన్స్ఫర్ కానివ్వమని చెప్పటంతో భరోసాగా ఉన్నారు. కానీ యాజమాన్యం మాత్రం డిప్యూటెషన్ అంటూ వంద కిలోమీటర్ల దూరం పంపటం, అందునా పాఠశాలలు ప్రారంభం కానున్న తరుణంలో ఇలా చేయటం ఎంతవరకు న్యాయమని కార్మికులు వాపోతున్నారు. కొంతమంది సీనియర్ కార్మికులు మాకు ట్రాన్స్ఫర్ ఇవ్వండి అని అడుగుతున్నా వారిని పక్కన పెట్టి డిప్యూటెషన్ ఇవ్వడమేమిటి అని కార్మికులు అడుగుతున్నారు. అలాగే సీనియారిటీని కాదని ప్రొటెక్టెడ్ వర్క్ మెన్ అని కొంతమంది జూనియర్ కార్మికులను అప్పటికప్పుడు జియం స్ట్రక్చర్ కమిటీలో పేర్లు పెట్టించి వారిని ఆపే ప్రయత్నం కార్మిక ద్రోహమేనని, ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసినట్లే నాని కార్మికులు పేర్కొంటున్నారు. ఒక వైపు సింగరేణి చైర్మెన్ పారదర్శకంగా ట్రాన్స్ఫర్ చేయాలని చెపుతుంటే కొందరి ట్రాన్స్ఫర్లు ఆపడానికి అడ్డదారుల్లో కార్మికసంఘాలు ప్రయత్నం చేయటం హేయమైన చర్య అని దీనిని టీబీజీకేఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.రంగనాథ్, వైస్ ప్రెసిడెంట్ ఎండి.జాఫర్ పేర్కొన్నారు. ప్రొటెక్టెడ్ వర్క్మెన్ కు కూడా కొన్ని గైడ్ లైన్స్ ఉన్నాయని, వాటిని పాటించాలని లేదంటే కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు. ట్రాన్స్ఫర్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టాల్సిన బాధ్యత ఏరియా అధికారులపై ఉందని, అవినీతికి ఆస్కారం లేకుండా ఏరియా గౌరవాన్ని కాపాడాలని తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జియం

**ఇల్లెందు అర్బన్, మే 20,ప్రభాతవార్త:**



ఇల్లందు ఏరియాలో కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ఫిట్ కార్మికుల వారసులకి ఈ రోజు జియం కార్యాలయం లో ఏరియా జియం వి.క్రిష్ణయ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి లో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని బాధ్యతగా పనిచేయాలని అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పనిప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సంబంధిత అధికారులు తెలిపిన, రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని ఉన్నత స్థనాలకు ఎదగాలన్నారు. సింగరేణి లో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను మరియు కుటుంబాన్ని పోషించాలని అన్నారు. రామగుండం1 ఏరియా భూగర్భ గని లో పనిచేయుటకు నియామక ఉత్తర్వులు అందజేశామని తెలిపారు.కార్యక్రమంలో యస్ ఓ టూ జి యం. రామస్వామి, డిజిఎం పర్సనల్ జి.వి.మోహన్ రావు ప్రాతినిధ్య సంఘం నుండి యాదగిరి, అధికారుల సంఘం నుంచి ముస్తఫా, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

### కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ఇల్లెందు అర్బన్, మే 20, ప్రభాతవార్త:**




కేంద్రప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు మంగళవారం ఇల్లెందులో కొత్తబస్టాండ్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్ఏ.నబి,టియుసిఐ ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను, ప్రైవేటీకరణను ఆపాలని,కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్,స్కీం వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని, అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమానవేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని ఎడల జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెతో కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినఈకార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్,తొగర సామెల్,రామిశెట్టి నరసింహారావు,టియుఎం చారి,సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, టియుసిఐ జిల్లా నాయకులు కే.వీరన్న,వి. గురునాథం,బి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ర్యాలీ




*అశ్వారావుపేట రూరల్, మే 20 ప్రభాతవార్త:*

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మిక చట్టాలు అమలు చేయాలని లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక




రింగ్ రోడ్డు సెంటర్లోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి అధ్యక్షతన జరిగినసమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూకార్మికులకు మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కనీస వేతనం రూ.26వేలు ఉండాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఒకవైపు పోరాటాలునిర్వహిస్తుంటే మరొకవైపున కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29కార్మికచట్టలను, నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసేకుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలోసిఐటియు మండల కన్వీనర్ కేసు పాక నరసింహారావు, నాగమణి, తిరుపతమ్మ,విష్ణుకుమారి, సీత, కృష్ణవేణి, సుజాత, గిరిజన సంఘం జిల్లా నాయకులు సోడెంప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి: ఎంఇఓ

*అశ్వారావుపేట టౌన్, మే 20 ప్రభాతవార్త:*





ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని మండల విద్యాశాఖ అధికారి పి ప్రసాదరావుపేర్కొన్నారు. మండలంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంమంగళవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ప్రారంభమైంది. ఈ శిక్షణకార్యక్రమానికి మొత్తం 124 మంది ఉపాధ్యాయులు హాజరు కాగా కోర్స్ కోఆర్డినేటర్ గా మండల విద్యాధికారి ప్రసాద్ రావు వ్యవహరించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం లక్ష్యంగాప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించడం కోసం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెల్ ఫోన్ వినియోగంనియంత్రించుకోవాలని అన్నారు. ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమంకొనసాగుతుందని, ఉపాధ్యాయులు ఎవరికీ మినహాయింపు లేదని అందరూ తప్పనిసరిగాపాల్గొనాలని ఎంఈఓ ప్రసాద్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవల్లికాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వీరేశ్వరరావు, ఎమ్మార్పీలతోపాటుగా సిసిఓమహబూబ్, ఎంఐఎస్ రమేష్, సి ఆర్ పి లు రామారావు, హనుమంతు, సోమరాజు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి

*చింతపల్లి, 20మే,ప్రభాతవార్త:*



ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని, విద్యార్థులకు నూతన పద్ధతులద్వారా బోధించాలని చింతపల్లి ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటేశ్వరనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్పులకుఅనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన విధానాన్ని ఎప్పటికప్పుడు మార్చుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చాలని, లోపాలను సరిచేస్తూ శిక్షణ ఇవ్వాలన్నారు. బోధనలోని మెలకువలను 8 మంది మండల రిసోర్స్ పర్సన్‌ల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 102మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ముసిని కృష్ణమ్మ, రిసోర్స్ పర్సన్స్ వాసుదేవరెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి, సుగుణ, హనుమంతు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



*అశ్వారావుపేట రూరల్, మే 20 ప్రభాతవార్త:*

గత 15 రోజులుగా అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయురాలు పి హరిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాశిబిరం ముగిసింది. ముగింపు సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మండలవిద్యాధికారి పి ప్రసాదరావు మాట్లాడుతూ 15 రోజుల నుండి శిక్షణాశిబిరాన్ని చక్కగా నిర్వహించారని విద్యార్థులు అనేక అంశాలనుతెలుసుకోవడంతో పాటు ఆటలు కూడా అడుకోవడం వారికి ఈ వేసవిలో ఆటవిడుపుగాఉంటుందని అన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానంతో సహా షెడ్యూల్ ప్రకారం అన్నిఅంశాలను నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. విద్యార్థులు ఈ శిబిరం ద్వారాఏ మేరకు ఉపయోగం పొందారనేది వారితోనే చెప్పించారు. విద్యార్థులు ఈశిబిరంలో తయారు చేసిన వివిధ కళాకృతులను, చిత్రకళను పరిశీలించారు. అనంతరంప్రతిభకనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు కిషోర్, నర్సింహారావు, పిఇటి రాజు, సిఆర్‌పిప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీస్ కమిటీ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించిన డిఎస్పీ



*అశ్వారావుపేట అర్బన్, మే 20 ప్రభాతవార్త:*

స్థానిక పోలీస్ స్టేషన్‌లో మంగళవారం పాల్వంచ డిఎస్పీ సతీష్‌కుమార్ పీస్ కమిటీ కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో డిఎస్పీమాట్లాడుతూ త్వరలో జరుపుకునే బక్రీద్‌ను ప్రశాంతమైన వాతావరణంలోజరుపుకునేందుకు అందరూ సంయమనం పాటించి సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలోబిజెపి నాయకులు, ముస్లిం మత పెద్దలు, సంఘ్ పరివార్‌కు చెందినకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామశాఖ సమావేశాలు



*చింతపల్లి,20మే,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామశాఖ సమావేశాలు కొనసాగుతున్నాయి. సమావేశాల్లో భాగంగాద మంగళవారం మండలపరిధిలోని నసర్లపల్లి గ్రామశాఖ సమావేశం మారయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి పోలె వెంకటయ్య హాజరై మాట్లాడుతూ జూన్ 9న మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్‌లో మండల మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు ఎమ్మెల్సీ సత్యం, మాజీ ఎమ్మెల్యే వుజ్జిని యాదగిరిరావు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, వెంకటయ్య, ఎల్లయ్య, రాములు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.




## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే జారె



*దమ్మపేట, మే 20 ప్రభాతవార్త:*

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా రైతన్నల భూసారం పెంచే దిశగా కాంగ్రెస్‌ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని పచ్చిరొట్ట విత్తనాల పంపిణీకార్యక్రమం నిర్వహిస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారెఆదినారాయణ పేర్కొన్నారు. దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోనిర్వహించిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారెపాల్గొని విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి రైతులకు మద్దతుగానిలవాలన్న ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ ఎల్లిన రాఘవరావు, వైస్ చైర్మన్‌కట్టం ఎర్రప్ప. మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, వ్యవసాయ శాఖఅధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు చిన్నశెట్టిసత్యనారాయణ. నందమూరి నాగు, బుల్లి కొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీనాయకులు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

### కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని




*దమ్మపేట, మే 20 ప్రభాతవార్త:*

కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుచేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక చట్టాలు అమలు చేయాలని, లేబర్‌కోడ్లను రద్దు చేయాలని సిఐటియు, ఎఐటియుసిల ఆధ్వర్యంలో మంగళవారం నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో రాధఅధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు పిట్టల అర్జున్, ఏఐటియుసి జిల్లా నాయకులుఎస్ ధర్మ, ఏఐకేఎస్ జిల్లా నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణలు మాట్లాడారు. కార్మికులకు మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు తగ్గట్టుగా కనీస వేతనం రూ.26వేలు ఉండాలని, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని ఒకవైపు పోరాటాలునిర్వహిస్తుంటే మరొకవైపున కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టలను, 4 కోడ్‌లుగా మార్చి కార్మికులను బిక్షగాళ్లను చేసేకుట్రలకు బిజెపి ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. అనేక త్యాగాలఫలితమే కార్మిక చట్టాలని ఆ చట్టాలను సవరించి పెట్టుబడుదారులకుకార్మికులను బలి పెట్టే కార్మిక కోడ్‌లను తీసుకువస్తుంటే కార్మిక వర్గంచేతులు ముడుచుకొని కూర్చోదని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను పాలకులుమార్చుకునేంతవరకు అలుపెరిగిన పోరాటాలు నిర్వహిస్తారని అంతిమంగా కార్మికవర్గానిదే విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఆబోతుచెన్నకేశవులు, శ్రీలత, పద్మ, శ్రీదేవి, కుమారి, జయ, మురహరి, రఘు, ఏఐటిసినాయకులు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సంతలో మౌలిక వసతులు కల్పించాలి

**కాంపౌండ్ వాల్ లేక సిబ్బంది నానా ఇబ్బందులు**


**ఆదాయం పెరుగుతున్న వసతులు శూన్యం**

కారేపల్లి జూన్15 ప్రభాతవార్త :






ఒకప్పుడు ఈ ప్రాంతంలో అత్యంత ప్రాధాన్యత గల సంతగా పేరుందిన కారేపల్లి సంత నేడు సరైన సదుపాయాలు లేకపోవడంతో పాటు సంబంధిత దేవాదాయ శాఖ పట్టించుకోకపోవడం సంత అభివృద్ధి కుంటుపడింది అంగట్లో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శనిల సంతకు కావలసిన అన్ని వనరులు ఉన్న సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పాటు నిధుల మంజూరి చేయకపోవడం సంత ఆదాయానికి గండి పడింది ఆదాయం పెరుగుతున్న వసతులు శూన్యం కావడంతో సంతలో విక్రయాలు జరిపేందుకు చిరుకు వ్యాపారులు సంతకు రావడం లేదు వివరాల్లోకెళ్తే మండల కేంద్రమైన కారేపల్లి లో గల వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాలను నిర్వర్తిస్తున్న సంత యందు మౌలిక వసతులు లేక ప్రజలు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. గతంలో చిరు వ్యాపారులు కూరగాయలు విక్రయించేవారు జోరుగా సాగిన క్రమంలో ఈ ప్రాంతంలో అనేక గ్రామాల ప్రజలకు సంత ఉపయోగకరంగా మారింది అయితే సంతలో మౌలిక వసతులు కరువు కావడంతో వ్యాపారం చేసుకునేందుకు వచ్చే చిరు వ్యాపారులు ఇతరులు సంతకు రాకపోవడంతో ఆదాయం తగ్గుతూ వచ్చింది. ఇకపోతే ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా సంత ఆవరణలో నిర్మించిన కళ్యాణ మండపం నేడు నిరుపయోగంగా మారింది ప్రస్తుతం మందు బాబులకు అడ్డాగా మారడంతో పాటు బిచ్చగాళ్లకు ఆశ్రయంగా ఏర్పడింది కాగా నేడు సంతకు వచ్చే ప్రజలకు ప్రధానంగా మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నారు తాత్కాలికంగా నీటి సౌకర్యం ఎండోమెంట్ శాఖ కల్పించిన శాశ్వత చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది ఇకపోతే ఇటీవల కాలంలో సంతకు మేకలు గొర్రెలు విక్రయాలు అధికంగా జరుగుతుండడంతో సంత ఆదాయం క్రమేపీ పెరుగుతూ వస్తుంది ప్రధానంగా సంత చుట్టు కాంపౌండ్ వాల్ లేకపోవడం గేట్లు ఏర్పాటు చేయకపోవడం ఎండోమెంట్ సిబ్బంది పర్యవేక్షణ కష్టతరంగా మారింది సంత పరిసరాల్లో ప్రధాన రహదారి మార్గాలు ఉండడంతో క్రయవిక్రయాలు జరుపుకున్న వ్యక్తులు సంత రుసుములు చెల్లించకుండానే వెళ్ళిపోతుండడం సంత ఆదాయానికి గండి పడుతుంది ఇప్పటికైనా దేవాదాయ శాఖ సంత ఆవరణకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తే సంతకు పూర్వ వైభవం రావడంతో పాటు ఆదాయం కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది



# ప్రజా ఉద్యమాల నిర్మాత సుందరయ్య

కారేపల్లి మే 20 ప్రభాతవార్త;

నిరాడంబరతకు, సిద్ధాంత స్వచ్ఛతకు, మానవ విలువలకు నిలువెత్తు రూపం, ప్రజా ఉద్యమాల నిర్మాత, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ దక్షుడు, మార్క్సిస్టు సిద్ధాంత వేత్త, ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి నరేంద్ర అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సభ మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు వల్లే పోయిన కొండలరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట రథసారధి భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించిన నేత, కులమత ప్రాంతీయతత్వం లేకుండా మార్క్సిస్టు సిద్ధాంతాన్ని భారతదేశంలో అన్వయించి పదనిద్దేశం చేసిన విజ్ఞాన వేత్త అన్నారు., వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బాంచన్ దొర అన్న బక్కోడి చేత బందుకులు పట్టించి భూస్వాములు, రజాకార్లు, నిజాం సైన్యాన్ని పరిగెత్తించిన యోధుడన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం ఎలా నిర్మించాలో పాలకులకు పరిపాలన విధానాన్ని నేర్పిన ప్రతిపక్ష నేతగా, ప్రజలు పదవులు ఇస్తే ఆ పదవులను ప్రజలకి ఎలా పని చేయాలో చూపించిన నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శమన్నారు. నేటి భవిష్యత్తు తరాలకు మానవ విలువలు రాజకీయ విలువలను పోగేసిన విజ్ఞాన ఘని సుందరయ్య అని ఆయన ఆశయ సాధన కోసం పాటుపడడమే పుచ్చలపల్లి సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా పోరాటాలు నిర్మించడమే నేటి కమ్యూనిస్టులు కర్తవ్యమని ఆ బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య ఎగుర వేశారు. ఈ వర్ధంతి సభలో పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి బాబు, అజ్మీర శోభన్ బాబు, ధరావత్ వినోద్, షేర్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య, మన్నెం బ్రహ్మయ్య, భూక్య శీను, షేక్ చిన్న సైదులు, మాలోత్ హనుమ, భారత లక్ష్మి, బానోత్ బావ్ సింగ్, ధరావత్ రవి, భూక్య కృష్ణ, కొండం వెంకటేశ్వర్లు, మాలోతు రామకోటి, మోత తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయ వృత్తి సమాజంలో గౌరవాన్ని పెంచుతుంది

**కామేపల్లి ఎంఈవో జి. వెంకట్**

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :

ఉపాధ్యా య వృత్తి అనేది సమాజంలో గౌర వాన్ని పెంచు తుందని మండల విద్యాశాఖ అధి కారి జి. వెంకట్ అన్నారు. కామేపల్లి మండ లంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్న త పాఠశాలల్లో పనిచేసే ఎస్ జి టి, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ఉపాధ్యాయులకు 5 రోజులపాటు నిర్వహించనున్న వృత్తింతర శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈనెల 24 వరకు ఈ తర గతులు కొనసాగుతాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే విద్య నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమో దు సంఖ్యను పెంచేందుకు కృషి చేయా లని కోరారు. కాగా శిక్షణ కార్యక్రమంలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన లో ప్రతి విద్యార్థి ప్రాథమికంగా చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు సాధించా లనే లక్ష్యంతో ఎఫ్ ఎల్ ఎన్ అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సనల్ గా జి. సత్యనారాయణ, ఎం. మురళీధర్ రెడ్డి, డి వి సత్యం, ఎన్ శ్రీనివాసరావు, టి. వెంకన్న, ఎం. రమేష్, బి మున్యా, బి. సీతారాం లు వ్యవహరించారు . మండల పరిధిలోని ఎస్ జి టి టీచర్లు, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని విజయవంతం చేయండి

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త :



కామేపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్ర హం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వ ర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వ ర్ధంతి కార్యక్రమం ను బుధవారం ఉద యం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మం డల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి మంగళవారం తెలిపారు. మండల నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, ప్ర జా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయ కులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొ ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఆయన కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

కామేపల్లి, మే 20 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటో త్ జాయ్ లూసీ వివాహ మహోత్సవానికి మంగళవారం హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు. సూర్య తండ గ్రా మంలో జాటోత్ బాలులక్ష్మి కుమారుడి వివాహ వేడుక కు హాజరై నూతన వధూ వరులను బి ఆర్ఎస్ మండల నాయకు రాలు, ముచ్చర్ల గ్రామ మాజీ సర్పంచ్ జా టోత్ జాయ్ లూసీ ఆశీర్వదించడం జరి గింది.



# ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు

కల్లూరు, మే 20, ప్రభాతవా ర్త

కల్లూరు మండల పరిధిలోని పలు హనుమాన్ దేవాలయాల్లో మంగళవారం హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి, చెన్నూరు, లింగాల, బోడి మల్లె, కల్లూరు తదితర గ్రామాలలో ఉన్న దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని నిర్వహించారు.



# రైతులకు అద్భుతమైన పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## జీలుగుల విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా అమలు కానీ అద్భుతమైన పథకాలు రైతులకు అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి సొసైటీలో రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దేశంతో సొసైటీలు, ఐకెపిలో డీసీఎంఎస్ ల ద్వారా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అదనంగా సన్న రకం ధాన్యానికి కింటాకు 500 రూపాయలు బోనస్ చొప్పున ఇచ్చిన ప్రభుత్వం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేయడం జరిగిందని ఆమె అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు సైతం దశలవారీగా అన్ని అమలు చేయడం జరుగుతుందని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసా, రైతులకు సబ్సిడీపై విత్తనాలు తదితర ఎన్నో పథకాలు ఇస్తూ రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీలుగు విత్తనాలు బయట మార్కెట్ 30 కేజీల బస్తా 4270 రూపాయలు ఉందని అదే ప్రభుత్వం 50 సబ్సిడీపై 30 కేజీల బస్తా కేవలం రూ 2,137 50 రూపాయలకే అందిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల సహాయ సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరిచి మీరందరూ ఆశీర్వచనాలు అందించాలని ఈ సందర్భంగా రైతులను ప్రజలను ఎమ్మెల్యే కోరారు. కాకర్లపల్లి సొసైటీకి ప్రభుత్వం 50 సబ్సిడీపై 15 క్వింటాళ్ల జీలుగు విత్తనాలను మంజూరు చేసిందని సత్తుపల్లి ఏడిఏ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 30 కేజీల జీలుగు విత్తనాల బస్తా 50 రాయితీపై రూ 2,13750 పైసలు చెల్లించి రైతులు కొనుగోలు చేయొచ్చని ఏడిఏ సూచించారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు నకలు తీసుకొని వస్తే విత్తనాలు పొందవచ్చని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సొసైటీ అధ్యక్షులు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్ ఏవో శ్రీనివాసరావు సొసైటీ సీఈవో వెంకటేశ్వరావు కాంగ్రెస్ ప్రముఖులు మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరావు చల్లగుండ్ల నరసింహారావు కిలారి వెంకటేశ్వరావు కంచర్ల రమేష్ పువ్వాళ్ళ ఉమా దొడ్డ సత్యం బేతిని బాబు పొదిలి శీను పొదిలి మారేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ లు, సిబ్బంది రైతులు గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.






# విద్యా రంగంలో సత్తుపల్లిని అగ్రగామిగా చేద్దాం

## ఎంఈఓ రాజేశ్వరరావు

సత్తుపల్లి మే 20 ప్రభాతవా ర్త

మండలంలో అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలు మరియు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లతో ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వర రావు మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరంలో చేపట్టాల్సి న కార్యక్రమాలు ఎఫ్ ఎల్ ఎన్ అమలు జరుపు తీరును గురించి ఏర్పాటు చేయబడ్డ ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలో సత్తుపల్లి మండలం విద్యా వ్యవస్థలో అగ్రగామిగా ఉన్నదని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత ఉన్నతంగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేద్దామని, రాజేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి లో ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధించాయని, తెలియజేశారు.. అంతేకాక ఈ ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేసి ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించే ప్రయత్నం సమిష్టిగా చేద్దామని తెలియజేశారు ఈ శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ మధుసూదనా చారి, చెన్నకేశవరెడ్డి ,రవీందర్ రెడ్డి, బాలాజీ, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, వేణుగోపాల్ రెడ్డి ,వెంకటేష్ ,లక్ష్మణరావు లు మరియు మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్జీటీలు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు పాల్గొన్నారు.



# సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని రద్దు చేయాలి

## ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ క్రాంతి కుమార్

సత్తుపల్లి మే 20 ప్రభాత వార్త

సింగరేణి ఉద్యోగుల నూతనంగా బదిలీ విధానాలపై వచ్చిన సర్క్యులర్ను వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సత్తుపల్లి సింగరేణి జేవిఆర్ఓసిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ జేవిఆర్ఓసిలో సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా , కార్మికులను మానసిక వేదనకు గురి చేస్తున్న నూతన బదిలీ విధానాన్ని యాజమాన్యం వెంటనే రద్దు చేయాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ , రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు సర్క్యులర్ ను రద్దు చేయాలని వినపత్రం సమర్పించారు అని ఆయన తెలియజేశారు.సింగరేణి యాజమాన్యం ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధనల ఉత్తర్వులు పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని ఇలాంటి ఉత్తర్వులపై ఉద్యోగులు తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తున్నారన్నారు.సింగరేణిలో ఉద్యోగి బదిలీ కోసం కనీసం 3 సంవత్సరాల సేవా అవసరమన్న నిబంధన , ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వడం , మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు నిబంధనలు ఇతర అంశాలపై కార్మిక వర్గం ఆవేదన వ్యక్తం చేస్తుందని తెలియజేశారు.136 సంవత్సరాల చరిత్రగా ఉన్నటువంటి సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగుల బదిలీలపై ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ లో నిబంధనలు కఠినంగా ఉన్నాయన్నారు.ఈ విధానాలు ఉద్యోగుల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం , సంస్థ అభ్యున్నతి కోసం , సంస్థను లాభాల బాట దిశలో నడిపించే కార్మిక వర్గం కోసం ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడు కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఉద్యోగుల బదిలీలపై ఇటీవల వచ్చినటువంటి సర్క్యులర్ను రద్దు చేయాలని క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు రావి నాగేశ్వరరావు , బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ నాగ ప్రకాష్ , బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ.వి.రెడ్డి , నాయకులు మురళి , తిరుమల రావు , సందీప్ , దాసరి శ్రీనివాస్ , రషీద్ , కిషన్ రావు , కొమరయ్య మురళి ,బాలకృష్ణ , మురళి , కిషన్ రావు , పొట్టి కిరణ్ , మున్వర్ ఖాన్ , శ్రీధర్ , రమేష్ , చెరుకు రాజు , నరేందర్ , గాలి వెంకటేశ్వర్లు , మోసిన్ , చాంద్ , కాజా , కొమురయ్య , సదానందం , హరికుమార్ , తిరుపతి ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# రేషన్ దుకాణాలలో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు

కల్లూరు, మే 20, ప్రభాతవా ర్త



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న 33 రేషన్ దుకాణాలలో సివిల్ సప్లై అధికారులు మూడు బృందాలుగా వెళ్లి సన్న బియ్యం, లావు బియ్యం నిల్వలను, పూర్తి వివరాలను, రికార్డులను తనిఖీలు నిర్వహించారు. కల్లూరు, చెన్నూరు, ముచ్చారం, పేరువంచ, చిన్న కోరుకొండి, మర్లపాడు, తాళ్లూరు వెంకటాపురం, బత్తులపల్లి తదితర గ్రామాలలో రేషన్ దుకాణాలలో ఉన్న నిల్వలను, రికార్డులను తనిఖీలు నిర్వహించి తదుపరి సమాచారాన్ని జిల్లా అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై అధికారులు సత్యనారాయణ, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసులు విచారించి పూర్తి చేయండి...

## విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే..

సత్తుపల్లి మే 20 ప్రభాత వా ర్త

దీర్ఘకాలికంగాపెండింగ్లో ఉన్న ఎస్సీ ఎస్టీ కేసులను సమగ్రంగా విచారణ చేసి త్వరగా వాటిని పూర్తిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సమావేశంలో అధికారులకు సూచించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ ఉన్నత అధికారులు ప్రభుత్వం ఉన్నత శాఖ అధికారులతో విజిలెన్స్ మొనటరింగ్ సమావేశం మంగళవారం నిర్వహించగా కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పై విధంగా పేర్కొన్నారు. సమావేశం లో ఖమ్మం జిల్లా లో నియోజకవర్గం వారీగ ఎస్సీ ఎస్టీ పాత కేసులు మరియు నూతన కేసులు పై చర్చించారు.పెండింగ్ లో వున్న కేసులు గురించి వివరాలు తెలుసుకొని వాటిని సమగ్ర విచారణ చేసి కేసులను పూర్తి చెయ్యాలి అని




న్నారని సమావేశం లో చర్చించి, ప్రభుత్వం కు నివేదిక ఇవ్వాలి అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఎస్సీ ఎస్టీకేసుల విచారణ సమయం లో అం దించే కంపెన్సెషన్ ను గత జీవో ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థిని, విద్యార్థులకు కాలేజీ లో స్కాలర్ షిప్ లు పెండింగ్ లో ఉండటం వల్ల కాలేజీ యాజమాన్యం వారు ఎస్సీ ఎస్టీ స్టూడెంట్స్ ను పలు పలు ఇబ్బందులు గురి చేస్తు కాకుండా ఇప్పుడు పెరిగిన ధరలు, ఖర్చు దృష్ట్యా ఎస్సీ ఎస్టీ లకు ఆర్థిక పరమైన ఎక్స్ గ్రెసియా పెంచి అందించాలి అని సమావేశం లో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వం కు నివేదిక ఇవ్వాలి అని అధికారులను కోరారు. హాస్టల్స్ లో వుండే ఎస్సీ ఎస్టీ మిడ్ డే మీల్స్ వర్కర్స్ యొక్క పెండింగ్ బిల్స్ గురించి, ఎస్సీ ఎస్టీ వర్కర్స్ సమస్యలు గురించి ఈ సమావేశం లో ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ చర్చించారు. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్ నుకలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గ పలు అభివృద్ధి, సమస్యలు పై మాట్లాడి, చర్చించిన ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్. అలాగే ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ను ఎమ్మెల్యే కలుసుకొని పలుసమస్యలు చర్చించారు.

# ప్రతిఒక్కరు ఆర్టీసీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

## - ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సరిరామ్

మణుగూరు, ప్రభాతవార్త, మే20 :




ప్రతిఒక్కరు ఆర్టీసీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని, ఆర్టీసీకి మూలస్థంభాలు డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లని ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సరిరామ్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు డిపోలో రీజనల్‌స్థాయి ప్రగతిచక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు తమపనిపై నిబద్ధతతో పనిచేస్తే ప్రయాణికుల



మన్ననలు పొందడంతో పాటు సంస్థ కూడా ఆర్థికంగా బలపడుతుందన్నారు. డ్రైవర్ల కేటగిరీ నుంచి 10మంది, కండక్టర్ల కేటగిరీ నుంచి 7, టిమ్ డ్రైవర్ల కేటగిరి నుంచి 3, మెకానికల్ కేటగిరీ నుంచి 3, పీహెచ్‌డీ డ్రైవర్ కేటగిరీ నుంచి 5మంది, ఉత్తమ బస్‌స్టేషన్‌గా ఖమ్మం కొత్తబస్టాండ్‌లకు ప్రగతిచక్ర అవార్డులు అందించినట్లు తెలిపారు. ఈ అవార్డులను అందుకొని ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ రామకృష్ణ, అకౌంట్స్ ఆఫీసర్ బాలస్వామి, రీజియన్ డిపోమేనేజర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పునర్వవ్యస్తీకరణకు చర్యలు

## - స్థానిక నాయకత్వం బలోపేతమే లక్ష్యం

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య

మణుగూరు, ప్రభాతవార్త, మే20 :

పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో పార్టీ పునర్వవ్యస్తీకరణకు చర్యలు ప్రారంభించామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యలు అన్నారు. వారు మంగళవారం మణుగూరు పట్టణంలోని కిన్నెరా కళ్యాణమండపం నందు పినపాక నియోజకవర్గస్థాయి కాంగ్రెస్‌పార్టీ ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్నిమండలాల్లో స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్నిమండలాలకు పార్టీ అధ్యక్షులుగా సేవలు అందించదలచిన ఆశావాహుల నుంచి దరఖాస్తులు




స్వీకరించడం జరిగిందని, టీపీసీసీ అబ్జర్వర్లు అందించిన ధఖాస్తులను పరిశీలించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారని, స్థానిక శాసనసభ్యుల సిఫారసుల ఆధారంగా నియామకప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు డాక్టర్ పి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పి.ప్రమోద్‌కుమార్, అన్నిమండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## - మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్

మణుగూరు, ప్రభాతవార్త, మే20 :

పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు వేసవిశిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లల్లో ఉత్సాహం, చురుకుతనం, పట్టుదల రెట్టింపయ్యేలా క్రీడలు దోహదపడతాయన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ఏర్పాటుచేసే వేసవిశిక్షణ శిబిరాలను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్



ఆఫీసర్ సింగు శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి.కృష్ణంరాజు, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

.నూతనకల్..మే20 ప్రభాతవార్త..

మండలంలోని పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మాత దయాగ్న క్లినిక్ !!పాలిక్లినిక్ లో లయన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనకల్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ ఎంతోమంది ప్రైవేట్ ఆసుపత్రులలో చూపించుకోలేక అందత్వం పొందుతున్నారని అన్నారు.అలాంటి వారికి ఉచితంగా లయన్స్ క్లబ్ వారు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ గా షేక్ నాగుల్ మీరా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్ స్వాతి,వీరేంద్ర చారి,క్యాంప్ మేనేజర్ లయన్ ఏలేటి నారాయణరెడ్డి క్లబ్ అధ్యక్షులు, లయన్ బందు కృష్ణయ్య, కార్యదర్శి లయన్ నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారి లయన్ షేక్ నాగుల్ మీరా, కోఆర్డినేటర్ లయన్ సాబాధి వెంకట్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మెంబర్షిప్ చైర్మన్ షేక్ యాకూబ్ అలీ, మహమ్మద్ ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మంది పరీక్షకు ఎంపికైనారు,వారిని సూర్యాపేట కంటి ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.




# ఘనంగా లక్ష మల్లెల పూజ

ప్రభాతవార్త, వడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా మంగళవారం 3 వ రోజు వేద పండితులు దరురి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష మల్లెల పుష్పార్చన నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు నిర్వహించి, వడమాల సేవ కార్యక్రమం నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక లక్ష మల్లెల పూజల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 4 వ రోజు బుధవారం లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్, సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరి శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, బొమ్మిడి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల, కక్కిరేణి పద్మ, పోతుగంటి మల్లికార్జున్,సునీత, డాక్టర్ దుర్గాబాయి, అడ్వకేట్ రమాదేవి, బచ్చు నీరజ, గుండా సువర్ణ, పప్పా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సుంచు లింగయ్యకు దళిత రత్న అవార్డు

మద్దిరాల /మే 20 :(ప్రభాత వార్త):

మండల కేంద్రంలోని చిన్ననేమీలా గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య కు ప్రజాసేవ కళాకారుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలోదళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉత్సవా కమిటీ చైర్మెన్ ఇటుక రాజు, మాదిగ సంఘాల ప్రధాన సలహాదరులు సంగీత రాజలింగం, కాంగ్రెస్ అధికార ప్రతినిధి విజయ్ కుమార్ మాదిగ కుల దండోరా అధ్యక్షులు కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెదవాగు ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కులు

**ఐదేళ్ళక్రితమే సిడబ్ల్యుసి అంచనాలు**

**రాష్ట్ర ప్రభుత్వానికి ఆనాడే నివేదించారట**

**ఐనా ఇరిగేషన్ జాగ్రత్త పడలేదు**

**నిర్లక్ష్యంతో ప్రాజెక్ట్‌ని ముంచేసింది**

**ఆంధ్రా వాటా విడుదలకు అనేక అనుమానాలు**

**రూ.19.20 కోట్ల నిధులకే మీనమేషాలు**

**గండి మాత్రమే పూడుస్తారట**

**సీజన్ ముంచుకొస్తుంటే నిర్ణయాలు నేటికీ జాప్యమే**

**అధికారులపై రైతుల ఆగ్రహం**



ఏపీ వాటా లేకున్నా పెదవాగు

పునరుద్ధరణ

రిజర్వాయర్‌లో అప్రోచ్‌లు కొట్టి కథ నడుపుతాం

ఈసారి అలుగు డిజైన్ అనివార్యం

ఆంధ్రా ఆయకట్టు అంతా పోలవరంలో కలవలేదు

జీఆర్ఎంబి కి దీనికీ ఎలాంటి సంబంధం లేదు

డ్యాం సేఫ్టీ నిపుణల సమక్షంలో ప్రభాతవార్తతో ఇంజనీర్ల బృందం

16వ పేజీలో...

ఇటీవల వార్తలో ప్రచురితమైన కథనం..



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

వేలాది కుటుంబాలకు అన్నంపెట్టిన పెదవాగుప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 1.4లక్షల క్యూసెక్కుల వరదగా., సాక్షాత్తూ కేంద్ర జలవనరుల సంఘమే (సిడబ్ల్యుసి) అంచనాలు విడుదల చేసినట్లు అధికారిక సమాచారం. 2019 సంవత్సరంలోనే ఈ సమాచారాన్ని ఢిల్లీ వర్గాలు తెలంగాణా రాష్ట్రానికి చేరవేసినట్లు తెలుస్తున్నది. నిజానికి రిజర్వాయర్ నిర్మాణం జరిగిన 1970 దశకంలో దీని వరద సామర్ధ్యం కేవలం 50 క్యూసెక్కులుగా ఉన్నందువల్లనే అదే ఉధృతిని ప్రామాణికంగా తీసుకుని డిజైన్ చేశారని గతంలో అనేక సందర్భాల్లో ఈ విభాగం వెల్లడించిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఈ ప్రస్తావన ఇప్పుడు ఎందుకు తేవాల్సి వచ్చిందంటే.,నిర్మాణం జరిగిన దాదాపు అర్ధశతాబ్దం తర్వాత క్యాచ్‌మెంట్ ఏరియానుంచి ప్రాజెక్ట్‌లోకి వచ్చిచేరే వరద తీవ్రత 50శాతానికి పైగా పెరిగిందనేది ఇక్కడ గమనార్హం. 2019 లోనే ఈ అంశంమీద కేంద్ర జలవనరుల సఘం ఏదైతే ఆందోళన వ్యక్తం చేసిందో.,2014లో ఖచ్చితంగా అదే జరిగింది. అంటే రాబోయే విపత్తుని ముందుగానే గుర్తించి చెప్పినా తెలంగాణా నీటిపారుదల శాఖ ఈ విషయాన్ని చాలా లైట్‌గా తీసుకున్నదన్నమాట. దరిమిలా భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది. సిడబ్ల్యుసి ఏదైతే 1.4లక్షల క్యూసెక్కులు పెదవాగుని తాకుతాయని చెప్పిందో అక్షరాలా నిజమైంది. ఇంకో ఆశ్చర్యమేమంటే ఈ సమాచారాన్ని హైద్రాబాద్ స్థాయిలోనే తొక్కిపెట్టారట. శాఖాపరంగా ఏ స్థాయి ఇంజనీర్‌కీ దీన్ని సర్క్యులేట్ చేయలేదని అంటున్నారు. పొంచిఉన్న ప్రమాద తీవ్రత ఏంటో నాలుగేళ్ళ ముందే తెలిసినా, స్ట్రక్చర్‌ని సరిదిద్దుకునేందుకు ఆర్ధిక అంచనాల ఫైళ్ళు అటు ఆంధ్రా ఇటు తెలంగాణా ప్రభుత్వాల కార్యాలయాల్లో నానుతున్నా పట్టించుకున్న దిక్కు లేకుండా పోయింది. దీంతో అమూల్యమైన సాగునీటి వనరుని తర్పణం ఇచ్చుకోక తప్పలేదు. సరే ఇది గడచిపోయింది. ఇప్పుడు ఎన్ని అనుకున్నా ప్రయోజనం లేదు. ఐతే ఈ ప్రాజెక్ట్ మరమ్మతుకు సాగుతున్న తంతుని పరిశీలిస్తే చాలా బాధాకర అంశాలు కనిపిస్తున్నాయి.

### రెండు రాష్ట్రాలమధ్య రంపపుకోత

గత ఏడాది జూలై 18 తెల్లారేసరికి పెదవాగు ప్రాజెక్ట్ గోదాట్లో కలిసిన విషయం తెలిసిందే. అప్పటినుంచీ ఆంధ్రా-తెలంగాణా రాష్ట్రాల ఇరిగేషన్ విభాగాల మధ్యన ఈ రిజర్వాయర్ రంపపుకోతకు గురవుతున్నది. అదెలాగో చూద్దాం. 2014లో రాష్ట్రం విడిపోయాక పెదవాగుప్రాజెక్ట్ అనేది ఈరెండు రాష్ట్రాల ఉమ్మడి సొత్తయింది. 85శాతం ఆయకట్టు ఆంధ్రాలో ఉంటే.,కేవలం తత్తిమా 15శాతం మాత్రమే తెలంగాణాలోకి వచ్చింది. దీంతో ఇక్కడ ఏమరమ్మతు చేయాలన్నా ఇదే దామాషాల్లో ఖర్చులు భరించాల్సి వచ్చింది. పైగా రాష్ట్రం విడిపోయాక ఈ నిర్మాణం "గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్" చేతుల్లోకి వెళ్ళింది. దీంతో ప్రాజెక్ట్ మరమ్మతులకోసం అవసరమైన ఇరురాష్ట్రాల వాటా మంజూరుకోసం గడచిన ఐదేళ్ళుగా విఫలయత్నం జరుగుతూనే ఉంది. ఈ క్రమంలో రిజర్వాయర్ వరదల్లో కలిసిపోయింది. జూలై 18న కొట్టుకుపోతే అదే నెల 23న ఇరిగేషన్ అత్యున్నతస్థాయి ఇంజనీర్ల బృందం డ్యామ్‌సేఫ్టీ అథారిటీ నిపుణులు ప్రమీల నేతృత్వంలో మందలపల్లిలో సమావేశమై "ఆంధ్రా ఇవ్వకున్నా తెలంగాణానే డబ్బులు సమకూరుస్తుందని" బల్లగుద్ది మరీ చెప్పారు. అ తర్వాత జాతీయ గిరిజన్ కమీషన్ సమావేశంలో మాజీమంత్రి జలగం సమక్షంలోనేమో "ఆంధ్రావాళ్ళకిఇ లేకలు రాసినా పట్టించుకోవడంలేదని" పరస్పర విరుద్ధ స్టేట్‌మెంట్లు ఈ ఇరిగేషనే చేసింది. ఇంతకీ ఆంధ్రా డబ్బు ఇవ్వకపోయినా ప్రాజెక్ట్ పునరుద్ధరణ జరుగుతుందా లేక ఆ రాష్ట్రం తమ వాటా విడుదల చేయకపోతే ఆగిపోతుందా ? తేల్చిచెప్పాల్సిన తరుణం ఆసన్నమైంది. ఈ రెండు ప్రభుత్వాల మధ్యన రిజర్వాయర్ రంపపుకోతకు గురవుతున్నది.

### ఆంధ్రా వారి సరికొత్త సందేహాలు

మాజీ మంత్రి జలగం ప్రసాదరావు చొరవతో జాతీయ గిరిజన కమీషన్ ప్రతినిధి ప్రాజెక్ట్ దుస్థితిని చూసివెళ్ళాక ఆంధ్రా-తెలంగాణా ప్రభుత్వాల సంయుక్త మంజూరీల ప్రతిపాదనలు ఊపందుకున్నాయి. కొట్టుకుపోయిన కట్టని పునరుద్ధరించడానికి మాత్రమే రూ.19.20కోట్లను శాంక్షన్ చేయడానికి ఈ రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు ఫైళ్ళు తెరిచారు. ఇంకేముంది రైతుకు మంచిరోజులొచ్చాయని, కనీసం తెగిన కట్టయినా పూడిస్తే ఎంతోకొంత ఉపశమనం ఉంటుందని సంబరపడ్డారు. కానీ జరుగుతున్నది మరోలా ఉన్నది. ఈ రూ.19.20కోట్లల్లో ఎపి వాటా రూ.15కోట్ల పైమాటే. దీంతో అక్కడి సర్కార్ ఈవిషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నది. అందులో తప్పేముంటుంది ఏ ప్రభుత్వమైనా అదే చేస్తుంది. ఆంధ్రా వాటర్‌రిసోర్సెస్ శాఖ వారి మెమో నెంబర్: డబ్ల్యుఆర్‌డి-35021/29/2017-ఐఎన్/ఈఎ తేది:08.05.2025 ద్వారా ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు కొన్ని సందేహాలు వ్యక్తం చేశారు. తాజా మరమ్మతుకోసం వారు ఇవ్వాల్సిన రూ.15కోట్ల కోసం ఇదంతా. అందులో అధికారులు ఈ పాయింట్లు పొందుపరిచారు. 1. కేంద్ర జలవనరుల సంఘం వారు పెదవాగుప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో 1.04లక్షల క్యూసెక్కులని చెప్పినప్పుడు.,ప్రస్తుతమున్న కేవలం మూడు గేట్లతో కూడి ఉన్న "ఎర్త్‌బండ్" ని రూ.19.20కోట్లు పెట్టి పూడిస్తే మాత్రం భవిష్యత్తులో ఎలాంటి విపత్తురాదని గ్యారంటీ ఏమిటి ? కొత్తగూడెం ఛీఫ్‌ఇంజనీర్ ఇరిగేషన్ వారే స్వయంగా లక్షానాల్గువేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వల్ల ఇప్పుడున్న 3 వియర్స్‌స్థానే మరో రెండు పెంచి దాన్ని ఐదు క్రస్ట్‌గేట్లకు పెంచాల్సి ఉన్నదని అన్నారు కదా అలాంటప్పుడు ఈ రూ.19.20కోట్లతో మరమ్మతులు అక్కరకు ఎలా వస్తాయి ? అనే పరోక్ష అభ్యతరంతో పాటుగా రెండవ పాయింట్‌లో మరో ట్విస్ట్ జోడించారు. ఈ రూ.19.20కోట్ల తెలంగాణా అంచనాలో అసలు ఆంధ్రా షేర్ ఏమిటో చెప్పలేదని అన్నారు. మరి ఇదేం విచిత్రమో అర్ధంకాలేదు. 85:15 వాటాల నిష్పత్తిలో ఎపిది 85 శాతం ఐనప్పుడ క్యాలికిలేటర్ తీసుకుని లెక్క చేసుకోవడమేగా. అంటే తెగిన కట్టని పునరుద్ధరించే ప్రక్రియ కూడా ఇంకా తొలిదశలోనే ఉన్నదన్నమాట. వర్షాకాలం ముంచుకొస్తున్నది. రుతుపవనాలు ముందుగానే వస్తాయంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రస్తుత సీజన్‌కి ప్రాజెక్ట్ రైతుచేతికి అందుతుందా లేదా అనేది అనుమానమే. రూ.19కోట్లు పెట్టి తెగిన కట్టని మరమ్మతు చేయడానికే ఆంధ్రా సర్కార్ ఇలా మీనమేషాలు లెక్కిస్తుంటే రేపొద్దున్న నిజంగా ఐదు క్రస్ట్‌గేట్ల నిర్మాణానికయ్యే రూ.100 కోట్ల అంచనాల్లో ఇంకెంత రంజుగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

# అడవిలో దొంగలు పడ్డారు

**ఆస్తిని దోసుకెళ్తున్న దొంగలు...**

**చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు...**

**సత్తుపల్లి మే 20 ప్రభాతవార్త**

అడవిలో ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంటే దొంగలు ఇష్టారాజ్యంగా అడవి సొత్తును దోసుకెళ్తున్నారు. అడవిలో వాగుల వెంట ఉన్న అపారమైన ఇసుకను రాత్రి పగల బేధం లేకుండా టాక్టర్ల సహాయంతో దొంగలు తోడేస్తుంటే నివారించాల్సిన అటవీ శాఖ అధికారులు వాళ్లకి వత్తాసు పలుకుతున్నారని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. ప్రతిరోజు అడవిలో ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో తోడేస్తూ వేలాది రూపాయలు దొంగలు సంపాదిస్తున్నారని ప్రజలనుంచి విమర్శలు వస్తున్నాయి. వివరాల్లోకెళ్తే సత్తుపల్లి అటవీ రేంజ్ పరిధిలోని చెరుకుపల్లి బవన్నపాలెం అడవుల్లోని వాగుల్లో నుంచి నిత్యం రోజుకి 10 నుంచి 15 ట్రాక్టర్లు ఇసుక తోడేస్తూ దొంగలు సొమ్ము చేసుకుంటున్నారని వీరికి అటవీ శాఖ అధికారుల అండదండలు ఉన్నాయని ఆయా ప్రాంత ప్రజల నుండి ఆరోపణలు ఇస్తున్నాయి. పేదవాడు ఇందిరమ్మ ఇల్లు కట్టుకుందామని ఒక ట్రాక్టర్ ఇసుక తీసుకొస్తే పేదవాన్ని అడ్డుకొని కేసులు వరకు వెళ్లి ఇబ్బంది పెడుతున్న అటవీశాఖ అధికారులు నిత్యం వాగుల్లో ఇసుక విక్రయించి సొమ్ము చేసుకుంటున్న దొంగల్ని పట్టుకోవడంలో అటవీశాఖ అధికారులు విఫలమవుతున్నారని ఆ శాఖ తీరుపై విమర్శలు వస్తున్నాయి. అటవీశాఖ అధికారుల అండదండలతో ఇటీవల కాలంలో ఆ శాఖ ఆవరణలోనే పలు క్వార్టర్లో నిర్మించారని వాటి నిర్మాణాలకు మొత్తం ఈ చెరుకుపల్లి వాగుల్లోనే తీసుకు వాడారని వాగులో ఇసుక వాడటానికి వారికి ఉన్న అక్కు ఒక్క ఇసుక



ట్రాక్టర్ తెచ్చిన పేదవాడికి హక్కు లేదా అని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వాగుల్లో నుంచి తీసుకొచ్చిన ప్రతి ట్రాక్టర్ కి ఆయా గ్రామ పంచాయతీలో సీనరేజీ కింద రుసుము చెల్లించాలి ఉందని అలాంటిది పంచాయతీలకే కూడా డబ్బులు కట్టకుండా దుమ్మా కొడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇంత బహిరంగంగా విచ్చలవిడిగా విపరీతంగా అటవీ సొత్తును దోచుకెళ్తున్న దొంగలకి ఆ శాఖ అధికారులు దాసోహం చేయటం విడ్డూరంగా ఉందని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా విషయంలో దొంగలకు సహాయ సహకారాలు అందిస్తూ అందిన కాడికి దోస్కోవటంలో అధికారులు సైతం వెనకాడట్లేదని ఆరోపణలు లేకపోలేదు. నిఘా పెడతాం రేంజర్... అడవిలో సర్కారు సొత్తు (ఇసుక) దోసుకెళ్తున్న దొంగల్ విషయం గురించి ప్రభాతవార్త మంగళవారం రేంజర్ స్నేహలత దృష్టికి తీసుకెళ్లగా అడవిలో నిఘా పెట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు. దొరికితే ఎలాంటి వారినైనా సరే ట్రాక్టర్ తో సహా స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తామని రేంజర్ స్నేహలత చెప్పారు.